01ATP02F_01ATP02F.qxd 02-11-2023 PM 11:16 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

శుక్రవారం 03 నవంబర్ 2023 పేజీలు : 04

నవంబర్ 5లోపు 132 ప్రాధాన్యత భవనాలను స్వాధీన పరచాలి

- జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు

హాజరైన వివిధ శాఖల అధికారులు

శ్రీసత్యసాయిజిల్లా, నవంబర్ 02, ప్రభాతవార్త ప్రతినిధి:

శ్రీసత్యసాయి జిల్లా వ్యాప్తంగా పూర్తయిన 132 ప్రభుత్వ ప్రాధాన్యత భవనాలను ఈ నెల 5వ తేది లోపు ఆయా శాఖలకు స్వాధీన పరచాలని శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలు నందు జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు ప్రభుత్వ ప్రధాన్యత భవన నిర్మాణాలు, హౌసింగ్ నిర్మాణాలపనులపై పంచాయతీరాజ్, ఇంజనీరింగ్ అధకికారులు, ఎంపిడిఒ, మున్సిపల్ కమీషనర్లు, మండలాల ప్రత్యేక అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ ప్రాధాన్యత భవనాలైన గ్రామ, వార్డు సచివాలయాలు, రైతుభరోసా కేంద్రాలు, డా.వైఎస్ఆర్ హెల్త్ క్లీనిక్ భవనాల నిర్మాణాలను త్వరితగతి పూర్తి చేయాలని, ఎటువంటి నిర్లక్ష్యాన్ని సహించేది లేదని హెచ్చరించారు. ప్రతి మండలానికి ఏవారానికి నిర్దేశించిన లక్ష్యాలను అదే వారంలో పూర్తి చేయాలని, భవనాలు అత్యంత ప్రమాణాలను రూపుదిద్దుకునేలా చూడాలని, అందుకు అవసరమైన సిమెంట్ ఇండెంట్లు పంపాలని, బిల్లులు పెండింగ్‌లేకుండా ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలన్నారు. 45 గ్రామ సచివయాలయాలు, 47 రైతుభరోసా కేంద్రాలు, 40 వైఎస్ఆర్ హెల్త్ క్లీనిక్ భవన నిర్మాణాలు పూర్తియ్యాయని, వాటిని సంబంధిత అధికారులకు స్వాధీన పరచాలని సూచించారు. ఈ సందర్భంగా భవన నిర్మానాలలో వెనుకబడిన మండలాల అధికారులతో సుదీర్ఘంగా చర్చించిన కలెక్టర్ వారికి దిశ నిర్దేశ్యం చేశారు. హౌసింగ్‌లో మంచిఫలితాలు సాధించాలని, ఇంజనీరింగ్ అసిస్టెంట్లను ఆదేశించారు. మండల ప్రత్యేక అధికారులు, ఎంపిడిఓలు, గృహ నిర్మాణాల పనుల ఎలా అమలౌతున్నాయో పరిశీలించాలని, నిరంతర పర్యవేక్షణ జరగాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్‌శాఖ ఎస్ఇ గోపాల్ రెడ్డి, హౌసింగ్ పిడి చంద్రమౌళి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో ఖరీఫ్-2023 పంట కాలానికి మైనస్ 22.6 శాతం తక్కువగా వర్షపాతం నమోదు

- రబీ-2023 పంట కాలానికి సంబంధించి ఇప్పటి వరకు 93.7 శాతం లోటు వర్షపాతం నమోదు - జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి

అనంతపురం కలెక్టరేట్, నవంబర్ 2 ప్రభాతవార్త

జిల్లాలో ఖరీఫ్-2023 పంట కాలానికి సంబంధించి సాధారణ వర్షపాతం 319.7 మి.మీగాను మైనస్ 22.5 శతం తక్కువ వర్షపాతం అనగా 247.4 మి.మీ నమోదు అయిందని జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే రబీ-2023 పంట కాలానికి సంబంధించి ఇప్పటి వరకు 93.7 శాలం లోటు వర్షపాతం నమోదు అయిందన్నారు. జిల్లాలో వర్షాభావ పరిస్థితులు మరియు ఇతర అంశాలను పరిగణలోకి తీసుకుని మొత్తం 28 కరువు మండలాలను ప్రకటించడం జరిగిందన్నారు. జిల్లాలో వుండే ప్రాజెక్టులు అయిన హెచ్ఎల్‌సి మరియు హెచ్ఎన్ఎస్ఎస్ ద్వారా విడుదలయ్యే నీటిని తాగునీటి కోసం మొదటి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందన్నారు. అలాగే జిల్లాలో జూన్ నుండి అక్టోబర్ మాసం వరకు లోటు వర్షపాతం నమోదు అవడం వల్ల ప్రాజెక్టుల్లో నీటి లభ్యత తక్కువగా వుండడం వల్ల భూగర్భజలాలు 7.76 మీటర్ల నుండి 9.94 మీటర్లకు పడిపోవడం జరిగిందన్నారు. కావున అధిక నీటిని వినియోగించే పంటలు (వరి, మొక్కజొన్న, వేరుశనగ, ఉద్యానపంటలు) సాగు చేయకూడదని రైతులకు సూచించారు. అలాగే బోర్ల కింద సాగును కూడా తగ్గించుకోవాలని, ఇందుకు జిల్లా రైతులు సహకరించాలని కోరారు. అలాగే ప్రస్తుత రబీ సీజన్‌లో వర్షాభావ పరిస్థితుల వల్ల వర్షాధారం కింద సాగయ్యే పప్పుశనగ సాగు కూడా శ్రేయస్కరం కాదన్నారు. అధిక పెట్టుబడి పెట్టి రైతులు నష్టపోకూడదని కలెక్టర్ సూచించారు.

జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి

మాతృశిశు మరణాలు సంభవించకుండా పటిష్టచర్యలు తీసుకోండి

-డిఎంఅండ్‌హెచ్‌ఓ డా.ఎస్.వి.కృష్ణారెడ్డి

మాతృశిశు మరణాలపై నెలవారి సమీక్ష నిర్వహిస్తున్న దృశ్యం

శ్రీసత్యసాయిజిల్లా (వైద్యం), నవంబర్ , ప్రభాతవార్త

శ్రీసత్యసాయి జిల్లా వ్యాప్తంగా ఎలాంటి మాతృశిశు మరణాలు సంభవించకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని శ్రీసత్యసాయి జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి డా.ఎస్.వి. కృష్ణారెడ్డి ఆశాఖ అధికారులకు సూచించారు. నెలవారి సమీక్షలో భాగంగా జిల్లా వైద్యఆరోగ్య శాఖ కార్యాలయం నందు వివిధ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిదిలో జరిగిన మాతృశిశుమరణాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎంహెచ్ఓ మాట్లాడుతూ, మొదటి మూడు నెలలలోపు ప్రతి గర్భవతిని నమోదు చేసి ప్రమాదకర లక్షణాలు కలిగిన గర్భవతిని గుర్తించి ప్రత్యేకపరీక్షలు, సేవలు అందిస్తూ వారి హెల్త్‌ఎడ్యుకేషన్ ఇవ్వాలని, ఏతల్లి కూడా జన్మిస్తూ మరణించరాదని, కుటుంబంలో తల్లిమరణిస్తే ఆ కుటుంబం మొత్తం కూడా పూర్తి కష్టాల్లోకి కూరుకు పోతుందన్నారు. అందువల్ల ప్రతిబిడ్డ తల్లిని కాపాడే బాద్యత మన అందరిపై ఉందని డిఐఒ డా.కృష్ణయ్య తెలిపారు. గర్భవతులు కాన్పుకు మూడురోజుల ముందు 108, 102 వాహనాల సేవలను వినియోగించుకొని ప్రభుత్వ ఆసుపత్రిలోచేరి డాక్టర్ పర్యవేక్షణలో కాన్పు జరిగేలా చూడాలని, తద్వారాతల్లీ బిడ్డ క్షేమంగా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో డా.తిపేంద్రనాయక్, డా.సెల్వయ్ సొలమన్, డా.మంజువాణి, డా.వద్మలత, డా.జోవెల్ వెస్లీ, ఐసిడిఎస్‌పిడి లక్ష్మికుమారి , 108 జిల్లా మేనేజర్ సంజీవరెడ్డి, కో ఆర్డినేటర్ మహేస్, డిపిహెచ్ఎన్ఓ వీరమ్మ, హెల్త్ ఎడ్యుకేటర్ చంద్రనాక్, 11 మంఇ పిహెచ్‌సి మెడికల్ ఆఫీసర్లు, ఆరోగ్య కార్యకర్తలు, సూపర్‌వైజర్లు, ఆశాకార్యకర్తలు, అంగన్‌వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఈ నెల 7న పుట్టపర్తిలో పర్యటించనున్న ముఖ్యమంత్రి

శ్రీసత్యసాయిజిల్లా, నవంబర్ 02, ప్రభాతవార్తప్రతినిధి:

ఈ నెల 7వ తేదిన రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి పుట్టపర్తి పర్యటించనున్నట్లు జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు తెలియజేశారు. ఈ మేరకు గురువారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం నందు స్పందన సమావేశ మందిరంలో ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ముందస్తు ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో సమీక్షా సామవేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్పి ఎస్.వి.మాధవ రెడ్డి, సంయుక్త కలెక్టర్ టి.ఎస్.చేతన్, పెనుకొండ సబ్ కలెక్టర్ కార్తీక్, డిఆఓ కొండయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, అన్ని శాఖలు సమన్వయంతో పని చేసి ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం చేయాలని, జిల్లాలో రెండ లక్షల 75 వేల మంది రైతుభరోసా, ప్రధానమంత్రి కృషి యోజన లబ్ధిదారులు ఉన్నట్లు పేర్కొన్నారు. 7వ తేదిన ఉదయం 09:30 గంటలకు పుట్టపర్తి ఏయిర్‌పోర్టుకు విచ్చేస్తారని, అక్కడి నుండి పుట్టపర్తి వైజంక్షన్ పోలీస్ పరేడ్ గ్రౌండ్, రహదారుల వెంబడి పటిష్టమైన బారికెట్లు ఏర్పాటు చేయాలని, ఆర్‌అండ్‌బి అధికారులను ఆదేశించారు. ఏయిర్‌పోర్టులో ముఖ్యమంత్రి రాక, పోకలకు ముఖ్యమైన వారికి పాసులు మంజూరు చేయడం పుట్టపర్తి ఆర్‌డిఓ ఆధ్వర్యంలో జరుగుతుందన్నారు. ఎస్పి ఎస్.వి.మాధవ రెడ్డి పటిష్ట బందోబస్తు చర్యలు తీసుకుంటారని, కాన్వాయ్‌కు సంబంధించిన వివరాలు, రవాణాశాఖ అధికారి , త్రాగునీటి సౌకర్యం, శానిటేషన్‌ను ఆర్‌డబ్ల్యూఎస్, మున్సిపాలిటీవారు, వైద్యశిబిరాలు, ఆంబులెన్స్‌లను డిఎంహెచ్ఓ సిద్ధం చేసుకోవాలని సూచించారు. ముందస్తు ఏర్పాట్లలో భాగంగా ఆర్‌అండ్‌బి, ట్రాన్స్‌కో, రవాణా ఆర్‌టిసి, డిఎస్ఓ, అన్ని సంక్షేమ శాఖల అధికారులు తగు చర్యలు చేపట్టి కార్యక్రమం విజయవంతం చేయుటకు కృషి చేయాలన్నారు. లబ్ధిదారులతో పాటు ప్రజలు కూడా స్వచ్ఛంధంగా పాల్గొనే విధంగా ప్రత్యేక దృష్టి సారించాలని, ఎలాంటి లోటుపాట్లకు తావు లేకుండా పనులు పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయాధికారి సుబ్బారావు, డిఆర్‌డిఎ పిడి నరసయ్య, పిఆర్ఎస్ఇ గోపాల్ రెడ్డి, డిఎంహెచ్ఓ డా.కృష్ణారెడ్డి, డిసిహెచ్ఎస్ డా.ఎం.టి.నాయక్, డిసిఓ కృష్ణానాయక్, జిల్లా పరిశ్రమల అధికారి చాంద్‌బాష, పట్టుపరిశ్ర శాఖ జెడి పద్మమ్మ, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఇ రషీద్ ఖాన్, సర్వేఅండ్ ల్యాండ్ రికార్డ్స్ ఎడి రామకృష్ణ, ఎపిఎంఐపి పిడి సుందర్శన్, జిల్లా ఉద్యానశాఖ అధికారి చంద్రశేఖర్, ఐసిడిఎస్ పిడి లక్ష్మికుమారి, సాంఘిక సంక్షేమ శాఖ అధికారి శివరంగ ప్రసాద్, డిపిఓ విజయ్‌కుమార్, గిరిజిన సంక్షేమ శాఖ అధికారి నిర్మలజ్యోతి, సిపిఓ విజయ్‌కుమార్, స్కిల్ డెవలప్‌మెంట్ అధికారి ఖయ్యూం, చేనేత జౌళిశాఖ అధికారి రమేష్‌బాబు, ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

దేశానికే ఆదర్శం జగనన్న సురక్ష కార్యక్రమం

- ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి

కంటి పరీక్షల తీరును పరిశీలిస్తు ఎమ్మెల్యే అనంత

అనంతపురం సిటీ, నవంబర్ 2 ప్రభాతవార్త

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న జగ నన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం దేశానికి ఆదర్శంగా నిలుస్తోందని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు.నగరంలోని బుడ్డప్పనగర్, సూర్యనగర్ ప్రాంతాల్లో నిర్వహించి జగ నన్న ఆరోగ్య సురక్ష క్యాంపులు గురువారం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి పరిశీలించారు ఈ సందర్భంగా ఆయాకేంద్రాల్లో అందుతున్న వైద్య సవల తీరును ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి మీడియాతో మాట్లాడుతూ ప్రజల ఇంటి వద్దవే వెళ్లి వివిధ రకాల పరీక్షలు ఉచితంగా నిర్వహించి అవసరమైన వాటికి క్యాంపులలో వైద్యసేవలు అందించడంతోపాటు ఆపరేషన్లు, వైద్య సవలు అందించే వ్యవస్థ దేశంలో జగ నన్న సురక్ష కార్యక్రమం ద్వారా మాత్రమే సాధ్యమవు తోందన్నారు. అంతేకాకుం డాకంటి పరీక్ష కేంద్రాలు సైతం ఏర్పాటు చేసి ఉచితంగా ఆవరుషన్లు నిర్వహించి కంటి అద్దాలు అందించే కార్యక్రమం జగనన్న సురక్ష కార్యక్రమంలో అమలు అవుతోందన్నారు. వైద్యం ఎవరికీ భారం కాకూడదన్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఆకాంక్షించారు. ప్రజల అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చసుకోవాలి నూచించారు కార్యక్రమంలో నగర మేయర్ మహ్మద్ వసీం, డిప్యూటీ మేయర్లు వాసంతిసాహిత్య, కొగటం విజయభాస్కర్‌రెడ్డి, కమిషనర్ భాగ్యలక్ష్మి, కార్పోరేటర్లు ఆబుసాలెహా, సైవుల్లా బేగ్, లీలావతి, సాకే చంద్రలేఖ, వైసీపీ జిల్లా కార్యదర్శి గోపాల్‌మోహన్, నాయకులు జనార్ధన్‌రెడ్డి, పుల్లయ్యస్వామి తదితరులు పాల్గొన్నారు.

పేదల కుటుంబాల్లో వెలుగులు నింపడమే ధ్యేయంగా జగనన్న ప్రభుత్వం పనిచేస్తోంది - ఎమ్మెల్యే

నార్పల రూరల్, నవంబర్ 2 ప్రభాతవార్త

పేదల కుటుంబాల్లో వెలుగు నింపడమే ధ్యేయంగా జగనన్న ప్రభుత్వం పనిచేస్తోందని ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి, ప్రభుత్వ విద్య సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రంలోని సచివాలయం-1 పరిధిలో గురువారం మండల నాయకులతో కలిసి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే గడపగడపకు వెళ్లి సిఎం జగనన్న పాలనలో ఆయా కుటుంబాలకు జరిగిన మేలుకు సంబంధించిన సంక్షేమ పథకాల కరపత్రాలను అందచేశారు. సమస్యలను అడిగి తెలుసు కున్నారు. సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదల కుటుంబాల్లో వెలుగులు నింపేందుకు ముఖ్య మంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారన్నారు. గత నాలుగున్నరేళ్లలో దాదాపు 5,89,088 రూపాయల లబ్ధి చేకూ రిందని లబ్ధిదారుడు వందన నమస్కారాలు తెలియ హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్‌యార్డు మాజీచైర్మన్ నార్పల సత్య నారాయణరెడ్డి, జెడ్‌పి వైస్‌చైర్ పర్సన్ వేదాంతం నాగరత్నమ్మ, మండల అధ్యక్షులు నాగేశ్వ రరావు, సర్పంచు మన్నిల సుప్రియ, ఉపసర్పంచు గవ్వల శ్రీరాములు, ఎంపిడిఒ దివాకర్, తహశీల్దార్ హరికుమార్, పంచాయతీ సెక్రటరీ అశ్వత్థనాయుడు, సోదనపల్లి ఎంపిటిసి గుట్టురు కాటమయ్య, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు వైసిపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

పథకాల బుక్‌లెట్ అందచేస్తున్న ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి

పదవి చేపట్టి కాదు ప్రజాభిమానంతో నాయకుడైన గుండుమల

- నియోజకవర్గంలో వినూత్న రీతిలో తేదేపా కార్యక్రమాలు

మడకశిర నవంబర్ 02 ప్రభాతవార్త:

మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి

చరిత్రసృష్టించేవాళ్లు ఎప్పుడు మాటలు చెప్పరూ చేతలతో చేసి చూపిస్తారు ప్రజల గుండెల్లో నిలుస్తారు చరిత్రసృష్టించి తీరు తారు. అలామడకశిర నియోజక వర్గంలో మాజీ ఎమ్మెల్సీ గుండు మల తిప్పేస్వామి దృఢసం కల్పంతో తెలుగుదేశం పార్టీ శ్రేణుల్లో నూత నోత్సాహాన్ని నింపుతూ ఎప్పటికప్పుడు అలు పెరుగకుండా వినూత్న రీతిలో ప్రజలకు చేరువవుతూ తెలుగు దేశంపార్టీ కార్యక్రమాలను నిర్వర్తిస్తున్నాడు. నేను నాయకు న్నికాదు మీసేవకున్ని నినాదంతో ప్రజలతో పాటు గా కార్యక్రమాలలో ఉత్సాహంగా పాల్గొంటారు. తెలుగుదేశంపార్టీ ఆధ్వర్యంలో చేపట్టినజెండాఖర్మ కార్యక్రమంలో నియోజకవర్గ వ్యాప్తంగా వినూత్న రీతిలో నిర్వహించారు. సెల్ఫీ ఛాలెంజ్ కార్యక్రమముర్ోడ్లు సరి గాలేవని పాదయాత్రలు, ఓటరు ధృవీకరణ కార్యక్రమాలను మడక శిర నియోజకవర్గ వ్యాప్తంగా అత్యున్నత స్థాయిలో నిర్వహిం చారు. ఇంకను మైనార్టీల జిల్లా స్థాయి సదస్సు, నాయి బ్రాహ్మణ సదస్సులకు రాష్ట్రస్థాయి నేతలను పిలిపించి ఎంతో ఘనంగా ఏ మాత్రం తగ్గకుండా నిర్వహించా రు. సాగునీటి సందర్శనల కార్యక్ర మాలను ఎంతో ఓపికతో చేస్తూ ప్రతినిత్యం ప్రజలకోసమే అన్నట్లు గా గుండుమల తావత్రయం. ఇంకను ప్రమాదాల బారిన పడిన వారిని, అనారోగ్యంతో ఉన్న వారిని పరామరి ంచడం ఇబ్బందులు ఉన్న వారికి ఆసుపత్రి ఖర్చుల కోసం ఆర్థిక సాయం చేయడం లాంటివి చేస్తుంటారు. ఇకవచ్చే ఎన్నికల కోసం చంద్రబాబు ఐదు కోట్ల ఆంధ్రుల కోసం ప్రవేశపెట్టిన బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని తన జనసమూహంతో ఇంటింటికి వెళ్లి ప్రచారం చేశారు. నారాలోకేష్ పాదయా త్రలో నేను సైతం అంటూ పాదయాత్రలో పాల్గొ న్నారు. చంద్ర బాబు అరెస్టుతో చంద్రబాబు విడుదల కోసం బాబుతో నేను అంటూ నియోజ కవర్గవ్యాప్తంగా రిలే నిరాహారదీక్షలు పాదయాత్రలు, దేవాల యా లలో ప్రత్యేక పూజలు, మసీదులలో నమాజులు, చర్చిలో ప్రార్థనలు కార్యక్ర మాల ను నిర్వహించారు. నాయకుండంటే నడవడం కాదు బాట వెయ్యడం దారి చూపడం ఇది గుండుమల నైజం. తెలుగుదేశం పార్టీ అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తూ ప్రజల కోసం పాటు పడుతున్న జన సేవకుడు మన గుండుమల తిప్పేస్వామి.



రిలే నిరాహారదీక్ష చేస్తున్న గుండుమల తిప్పేస్వామి

పాదయాత్రకు సిద్ధమైన గుండుమల

గుడిబండలో మండల సర్వ సభ్య సమావేశం

మాట్లాడుతున్న ఎంఎల్ఎ తిప్పేస్వామి

గుడిబండ, నవంబర్ 2 ప్రభాతవార్త

గుడిబండ మండల కేంద్రంలో నిమండల పరిషత్ కార్యాల యంలో సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమా నికి ముఖ్య అతిథిగా ఎంఎల్ఎ తిప్పేస్వామి హాజరయ్యారు. ఈ సందర్భ ంగా ఆయన మాట్లాడుతూ.. అధికారులు ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పని చేసి మండల అభివృద్ధికి కృషి చేయాలని, అలాగే ఈ సందర్భ:లో వర్షాభావంతో భూగర్భ జలాలు తగ్గిపోవడంతో గ్రామాలలో తాగునీటి ఎద్దడి నెలకొన కుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి రాధ మ్మ, జడ్పిటిసి భూతరాజు, ఎంపిడిఒ రామారావు, తహశీల్దారు నాగభూ షణ, ఈఒఆర్డి నాగరాజునాయక్, విద్యుత్ ఏఈ విశ్వనాథ్, సిడిపిఒ పద్మా వతి, సింగిల్ విండో అధ్యక్షుడుచంద్రశేఖర్, సర్పంచులు ఎంజారేగౌడ్, రంగస్వామి, లక్ష్మినారాయణ, శివరుద్రమ్మ, ఎంపిటిసిలు రామచంద్ర, రత్న మ్మ, సుశీల, రాజు తదితర అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

టిడిపి అధినేత నారా చంద్రబాబును కలిసిన మాజీ మంత్రి పరిటాల సునీత

- మీ ఆరోగ్యం ఎలా ఉందంటూ పరామర్శ

అనంతపురం, నవంబర్ 2 ప్రభాతవార్త బ్యూరో

రాజమండ్రి జైలునుంచి బైలుపై వచ్చిన టిడిపి అధినేత నారా చంద్రబాబును మాజీ మంత్రి పరిటాల సునీత కలిసారు. హైదరాబాదులోని చ ంద్రబాబు నివాసానికి వెళ్లి ఆమె అధినేతను కలిసి మీ ఆరోగ్యం ఎలా ఉందంటూ పరామర్శించారు. ఈ సందర్భంగా చంద్రబాబు ఆప్యాయంగా పలకరిస్తూ బాగానే ఉన్నానంటూ సమాధానమిచ్చారు. అలాగే పరిటాల సునీతనుకూడా క్షేమ సమాచారాలు అడిగి తెలుసుకున్నారు. చంద్రబాబుని కలిసిన వారిలో పరిటాల సునీతతోపాటు యనమల రామకృష్ణుడు,బీద రవిచంద్ర, ఎంఎల్సీ రామ్‌గోపాల్‌రెడ్డి,నారాయణ తదితరులు ఉన్నారు.

చంద్రబాబును కలిసిన టిడిపి నాయకులు

02ATP27_02ATP27.qxd 02-11-2023 PM 11:02 Page 1

నిత్యకృషీవలుడు డాక్టర్ వైవి.మల్లారెడ్డి

కళ్యాణదుర్గం టౌన్, నవంబర్ 2 ప్రభాతవార్త

నిత్యకృషీవలుడు డాక్టర్‌వైవి.మల్లారెడ్డి అని వక్తలుపేర్కొన్నారు. బుధవారం అనంతపురంజిల్లా వినియోగదారుల సంఘాల సమాఖ్య గౌరవాధ్యక్షులు చల్లా రాజశేఖర్‌చౌదరి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రఅవతరణ దినోత్సవం సందర్భంగా డాక్టర్ వైఎస్.రాజశేఖర్‌రెడ్డి పేరున జీవిత సాఫల్య పురస్కారంను గవర్నర్, ముఖ్యమంత్రి చేతులమీదుగా అవార్డు స్వీకరించడం పట్ల ఆనందంగాఉందని 1985లో రాయలసీమ విమోచన సమితి పేరుతో సాగునీటి ప్రాజెక్టుల కోసం దివంగత వైఎస్ఆర్ పాదయాత్రలో అప్పటి పార్లమెంట్ సభ్యులు దరూరు, పుల్లయ్య బంగిరామప్ప, నేను కదలిక ఇమామ్, మల్లారెడ్డి కలిసి చేసిన యాత్ర గుర్తుకు వస్తున్నాయి. దివంగత ఫాదర్ ఫ్రెర్రర్‌తో సిస్టర్ అన్ని ఫ్రెర్రర్‌తో జర్నీలో ఈ స్థాయికి మల్లారెడ్డి రావడం సంతోషం అని అన్నారు. రాష్ట్ర ఉత్తమ సామాజిక సేవా అవార్డు గ్రహీత చల్లా కిషోర్ చౌదరి, జర్నలిస్టు లింగప్రసాద్, దిశ ప్రొటెక్షన్ కౌన్సిల్ జిల్లా కార్యదర్శి సెలిన చౌదరి, రోజ్లీ రాజేష్, మాజీ ఎమ్మెల్యే శారదాంబ సోదరుడు ఓబుళరాజు, ఆంగ్ల అధ్యాపకులు మల్లికార్జున, ముప్పూరి బాబు, ఫిజికల్ డైరెక్టర్ కిరణ్‌చౌదరి, స్ఫూర్తి నరసింహులు, ఎల్ఐసి మురళీ తదితరులు అభినందనలు తెలిపారు. హర్షం వ్యక్తం చేశారు.

అక్రమంగా తరలిస్తున్న బియ్యం పట్టి వేత

కళ్యాణదుర్గం టౌన్, నవంబర్ 2 ప్రభాతవార్త

పట్టణంలో టి సర్కిల్ వద్ద భారత్ పెట్రోల్ పంపు సమీపంలో విజిలెన్స్ బిబిబి అధికారులు పి.ఫణీంద్రనాథ్‌రెడ్డి, ఎస్ఐ టి.రాజశేఖర్, ఎఇఇ, స్థానిక మండల రెవెన్యూ అధికారులతో కలిసి తనిఖీ చేసి అక్రమ రవాణా చేస్తున్న 147.50క్వింటాల్ల (300 బ్యాగులు) పిడిఎస్ బియ్యాన్ని పట్టుకుని సీజ్ చేసి చట్టపరమైన చర్యల నిమిత్తం ఇసి యాక్ట్ 1955 నిబంధనల మేరకు టి.సుబ్రహ్మణ్యం, సిఎస్‌డిటి, కళ్యాణదుర్గంకి సాధీనపర్చడమైంది. తదుపరి, నింధితులైన బి.మధుబాబు (స్టోర్ బియ్యం యజమాని), సి.రాజశేఖర్ (డ్రైవర్), సి.నాగభూషణరెడ్డి (వాహన యజమాని)లపై కళ్యాణదుర్గం పోలీస్‌స్టేషన్‌లో క్రిమినల్ కేసు నమోదు చేయించడమైంది.

బాలయోగి గురుకులంలో డీసీఓ ఆకస్మిక తనిఖీ

గురుకులంను పరిశీలిస్తున్న డీసీఓ

బ్రహ్మసముద్రం నవంబర్ 02 ప్రభాతవార్త,

మండల కేంద్రంలోని బాలయోగి గురుకుల పాఠశాలను డీసీఓ మురళీకృష్ణ గురువారం అకస్మీక తనికీ చేశారు. పాఠశాల రికార్డులను పరిశీలించిన అనంతరం టీచర్‌ల హాజరును పరిశీలించిన అనంతరం విద్యార్థులకు అందింస్తున్న భోజనంను పరిశీలించారు.అనంతరం పాఠశాలలోని వసతులను పరిశీలించిన అనంతరం విద్యార్థులకు నాణ్యమైన విధ్యను అందించాలని టీచర్‌లకు వివరించారు.

పంచాయితీల అభివృద్ధిపై సమీక్షా సమావేశం

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిడీఓ

బ్రహ్మసముద్రం నవంబర్ 02 ప్రభాతవార్త,

గురువారం మండల ప్రజాపరిషత్ కార్యాల యంలో ఎంపిడీఓ దాసా నాయక్,ఈఓఆర్‌డి వెంకట్ నాయుడు పంచాయితీ కార్యదర్శులతో పంచాయి తీల అభివృద్ధిపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రతిఒక్కరూ గ్రామాలలో అభివృద్ధికి మంజూరైన నిధులను సకాలంలో పనుల చేపట్టాలని అన్నారు.తాగునీటి సమస్యలు తలెత్తకుండాచూడాలని తెలిపారు. జీజీయంపి.సచివాలయభవనాలు. స్పంద న, జగనన్నకుచెబుదాం తదితర కార్యక్రమాలను చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శులు మురళి,కవిత, రవి, వెంకట్‌రాముడు, మల్లికార్జున,ప్రేమలత,శోభ పాల్గొన్నారు.

పంప్ హౌస్ నిర్మాణాలకు భూమి కోల్పోయిన రైతుల నష్టపరిహారానికి సమావేశం

వినతిపత్రం అందజేస్తున్న రైతులు

బెలుగుప్ప, నవంబర్ 2 ప్రభాతవార్త

పండమల కేంద్రంలో తహశీల్దార్ కార్యాలయంలో ఓనంపల్లి, దుద్దేకుంట, గంగవరం గ్రామాల్లో 28 మంది రైతులు భూములు కోల్పోయిన రైతులకు మొత్తం 28 మంది రైతులకుగాను 26.61 ఎకరాలకు నష్ట పరిహార సమావేశానికి హంద్రీనీవా సుజల స్రవంతి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుధారాణి హాజరయ్యారు. ప్రభుత్వం ఎకరానికి 5.50 లక్షలు ఇస్తారని ప్రకటన చేశారు. దీనికి విరుద్ధంగా రైతులు మాకు 15 లక్షలు ఎకరాకు నష్ట పరిహారం ఇస్తే ఇస్తామని, లేకపోతే మమేము మాత్రం భూములు ఎట్టి పరిస్థితుల్లో ఇవ్వమని తెగేసి చెప్పారు. అందులో భాగంగా స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుధారాణి మాట్లాడుతూ.. రైతుల సమస్యలన్నీ అనంతపురం జిల్లా కలెక్టర్‌కు తెలియజేస్తామని, మరల మీతో సమావేశం ఏర్పాటు చేసి తెలియజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దారు కుళ్లాయప్ప, సర్వేయర్ కోటేశ్వర్‌రావు, రైతులు పాల్గొన్నారు.

ఈ నెల 5న జిల్లా కురుబ కమిటీ ఎన్నిక

పుట్టపర్తిటౌన్, నవంబర్ 02, ప్రభాతవార్త

ఈ నెల 6న సాయిఅరామం నందు జిల్లా కురుబ కమిటీ ఎన్నిక జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. గురువారం సంఘం నాయకుడు సామకోటి ఆదినారాయణ ఒక ప్రకటన విడుదల చేస్తూ రాష్ట్ర కురుబ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో జిల్లా కమిటీ ఎన్నిక జరుగుతుందన్నారు. ఇప్పటికే జిల్లాలోని అన్ని మండలాల కురుబలను కలసి ఆహ్వానించినట్లు చెప్పారు. పూర్తి స్థాయిలో జిల్లా కమిటీ ఏర్పడితే కురుబల సమస్యలు సాంఘికంగా, రాజకీయంగా, ఆర్థికంగా వారి అభివృద్ధి కోసం కమిటీ పని చేస్తుందన్నారు. జిల్లాలోని అన్ని మండలాల నాయకులు సాయి అరామంకు ఈ నెల 5న చేరుకొని కమిటీ ఎన్నికకు సహకరించాలని ఆయన కోరారు.

కంటి చికిత్స కోసమే బెయిల్

- నాలుగు వారాల తరువాత చంద్రబాబు మళ్లీ జైలుకు వెళ్లాల్సిందే

- వైసిపి నియోజకవర్గం సమన్వయకర్త దీపికావేణు

హిందూపురం టౌన్, నవంబర్ 2 ప్రభాతవార్త

మాట్లాడుతున్న దీపికావేణు

కంటి శుక్లాలు ఆపరేషన్ చేయిం చుకోవాలని ఇతర ఆరోగ్య సమస్యలు వున్నాయి అంటే మానవతా దృక్ప థంతో న్యాయస్థానం నాలుగు వారా లు మధ్యంతర బెయిల్ ఇచ్చిందని దీనిని టిడిపి నాయకులు నిజం గెలిచింది అంటూ ప్రచారం చేసుకోవ డం హాస్యాస్పదంగా వుందంటూ హిందూపురం వైసిపి నియోజకవర్గం సమన్వయకర్త దీపికావేణు అన్నారు. గురువారం పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ దేశంలో ఏ ఖైదీకైనా అనారోగ్య సమస్యలు వుంటే న్యాయస్థానం షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేస్తుందని చంద్రబాబు విషయంలో కూడా అదేనన్నారు. నాలుగు వారాలు గడువు ముగిశాక చంద్రబాబు మళ్లీ జైలుకు వెళ్లాల్సిందేనని స్కిల్ డవలప్‌మెంట్ స్కాంలో చంద్రబాబు పాత్ర కీలకంగా వుందని అంతేకాకుండా చంద్రబాబు పిఎ శ్రీనివాస్ కూడా ఈ కుంభకోణంలో కీలకంగా వ్యవహరిచారని విచారణ తప్పుదోవ పట్టించేందుకు పిఎను విదేశాలకు పంపించారని ఆరోపించారు. న్యాయస్థానం మానవతా దృక్పథంతో మధ్యంతర బెయిల్ ఇస్తే టిడిపి దానిని వేరే విధంగా భావించి ర్యాలీలు, సంబరాలు చేసుకోవడం సిగ్గుచేటన్నారు. జనరల్ బెయిల్ మీదో, క్వాష్ పిటిషన్‌లో కేసు కొట్టివేస్తే తప్పా చంద్రబాబు బయటకు రాలేడన్న విషయాన్ని టిడిపి నాయకులు తెలుసుకోవాలన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా వున్నప్పుడు అన్ని శాఖల్లో అవినీతి జరిగిందని అవ ఇప్పుడు ఒక్కొక్కటిగా బయటపడుతున్నాయని ఆమె అన్నారు.

టిటిడి బోర్డు మెంబర్‌ను సన్మానించిన పాదయాత్ర బృందం

హిందూపురం టౌన్, నవంబర్ 2 ప్రభాతవార్త

తిప్పేస్వామిని సన్మానిస్తున్న దృశ్యం

తిరుమల తిరు వతి దేవస్థానం బోర్డు మెంబర్ మడకశిర ఎమ్మె ల్యే తిప్పేస్వామిని గురువారం హిందూపురానికి చెందిన తిరుమల పాదయాత్ర భక్త బృందం మర్యా దపూర్వకంగా కలిసి శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా హిందూపురం పట్టణం నుండి ప్రతిఏటా దాదాపు 500 మందికి పైగా భక్తులు భక్తిశ్రద్ధలతో తిరుమలకు పాదయాత్రగా వెళతారని పాదయాత్రగా వెళ్లే భక్తులకు తిరుమలలో వసతి సౌకర్యం, దర్శనానికి సహకారం అందించాలని ఈ సందర్భంగా వారు తిప్పేస్వామిని కోరారు. ఈ కార్యక్రమంలో పాదయాత్ర భక్త బృందం కన్వీనర్ భాస్కర్ (బాచి), సుబ్రమణ్యం (సన్నీ), కృష్ణారెడ్డి,దేశాయి, మురళి, తదితరులు పాల్గొన్నారు.

మంత్రి పెద్దిరెడ్డిని కలిసిన మధుమతి

హిందూపురం, నవంబర్ 2 ప్రభాతవార్త

మంత్రికి సమస్యలు వివరిస్తున్న మధుమతి

పంచాయతీరాజ్, గ్రామీణాభి వృద్ధి, గనులు, భూగర్భ శాఖమంత్రి, రాయ లసీమ రీజనల్ కో ఆర్డినేటర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని పిం దమూ వ్వరం వైసిపి నాయకు రాలు చౌలూరు రాల మధుమతి గురు వారం మర్యాదపూ ర్వక ంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గానికి సంబంధించిన పలు సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించవలసిందిగా కోరారు. ఇదేవిధంగా మంత్రి హిందూపురం నియోజకవర్గం రాజకీయాల గురించి ఆరా తీసినట్లు తెలిసింది.

14వవార్డులో జగనన్న ఆరోగ్య సురక్ష

హిందూపురం, నవంబర్ 2 ప్రభాతవార్త

జగనన్న ఆరోగ్య సురక్షలో పాల్గొన్న బలరామిరెడ్డి

హిందూపురం మున్సిపాలిటీ పరి ధిలోని 14వవార్డు ఇందిరానగర్‌లో గురువారం హిందూ పురం మున్సిపల్ వైస్‌చైర్మన్ బలరా మిరెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష కార్య క్రమంలో పాల్గొన్నా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎం తో ప్రతిష్టాత్మకంగా రాష్ట్ర ప్రజలందరూ ఆ రో గ్య ం గా వుండాలని జగనన్న ఆరోగ్య సురక్ష పథకానికి శ్రీకారం చుట్టారన్నారు. దీనిని పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష కా ర్యంపుల ద్వారా దీర్ఘకాలిక వ్యాధులు, చిన్నపిల్లలు, బాలింతలు, గర్భవతులకు వైద్యపరీక్షలు నిర్వహించి ఆరోగ్యంపై అవగాహన కల్పించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బెస్ట కార్పొరేషన్ డైరెక్టర్ లక్ష్మినారాయణ, కాణిపాకం వినాయక ఆలయ డైరెక్టర్ రవీంద్రుడు, నాయకులు, కార్యకర్తలు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

భవనంపై నుండి దూకి యువతి మృతి

పుట్టపర్తి , నవంబర్ 2, ప్రభాతవార్త

పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలోని గోకులంలో గల శ్రీసాయినివాస్ భవంతిపై నుండి దూకి గౌరి (17) అనే యువతి మృతి చెందింది. గురువారం సాయంత్రం 6 గంటల సమయంలో 7 అంతస్తుల భవనంపైకి వెళ్ళి ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలుస్తున్నది. గోరంట్ల మండలం బూడిదిగడ్డపల్లికి చెందిన లక్ష్మినరసమ్మ, గంగాద్రిలు ఈ భవంతిలో వాచ్‌మెన్‌లుగా పని చేస్తున్నారు. వారి కూతురైన గౌరి ఇంటర్ చదవుకున్నట్లు తెలుస్తున్నది. గత కొన్ని రోజులుగా గోకులం సాయిసూపర్ బజార్‌లో వర్కర్‌గా పని చేసేది. నెలరోజుల క్రితం వారు ఈ బిల్డింగ్‌లో వాచ్‌మెన్‌గా వచ్చి చేరినట్లు భవన యజమానులు తెలియజేస్తున్నారు. సంఘటన జరిగిన వెంటనే తల్లిదండ్రులు ఆ యువతిని స్థానిక సత్యసాయి జనరల్ ఆసుపత్రికి తీసుకెళ్ళగా, అక్కడ వైద్యధ్యాధికారులు పరిశీలించి సంఘటనా స్థలంలోనే ఆమె మృతి చెంది ఉంటుందని నిర్ధారించారు. స్థానిక పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని వాస్తవాలను సిసి ఫుటేజీల ద్వారా పరిశీలించారు. కాగా, ఆత్మహత్యకు గల కారణాలు ఏమిటనేది పోలీసుల విచారణలో తెలియాల్సి ఉంది. తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని పెనుకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగింది.

రాష్ట్ర ప్రజల ఆశీస్సులు చంద్రబాబుకు కావాలి...

- ముఖ్యమంత్రిగా చంద్రబాబు సేవలతో టిడిపి ప్రభుత్వం రావాలి....

- గుంతకల్లు మాజీ ఎమ్మెల్యే ఆర్.జితేంద్రగౌడ్

" బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ " కరపత్రాలను ప్రజలకు అందచేస్తూ టిడిపి విజయంకు సహకరించాలని పిలుపునిస్తున్న మాజీ ఎమ్మెల్యే ఆర్.జితేంద్రగౌడ్ తదితరులు.

గుంతకల్లు, నవంబర్ 02 ప్రభాతవార్త

రాష్ట్రంలో చంద్రబాబు ముఖ్యమంత్రి సేవలుగా టిడిపి ప్రభుత్వం రావాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్న సత్యంగా ప్రజల ఆశీస్సులు చంద్రన్నకు కావాలని గుంతకల్లు నియోజకవర్గం పార్టీ ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే ఆర్.జితేంద్రగౌడ్ పిలుపునిచ్చారు. " బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ " కార్యక్రమంలో భాగంగా పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు గురువారం ఆయన నేతృత్వంలో గుంతకల్లు పట్టణంలోని 1వ,2వ వార్డులలో పార్టీ శ్రేణులు, కార్యకర్తలు పర్యటించారు. ఈ సందర్భంగా వారు ఆయా వార్డుల ప్రజలకు తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ పథకాలుగా చంద్రబాబు ప్రకటించిన 6పథకాలు " బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ " కరపత్రాలను పంపిణీ చేశారు. ఈక్రమంలో ఆయన ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ రాష్ట్రంలో ఓ సైకో పాలనగా జగన్‌రెడ్డి హింసాత్మక చర్యలుగా వింతపోకడలుగా అసత్య ప్రచారాలతో ప్రజలను మభ్యపెడుతూ చంద్రబాబు పట్ల కక్షధోరణిలో అవినీతి జరిగిందంటూ నిరాధారాలతో న్యాయస్థానాలను సైతం పక్కదారి పట్టిస్తున్న తీరును గుర్తించాలన్నారు. పస్తుతం రాష్ట్రంలో దుష్ట రాక్షస పాలనగా సాగిస్తున్న సైకో ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి నేతృత్వంలోని వైకాపా ప్రభుత్వంను తరిమికొట్టాలని, రాష్ట్ర అభివృద్ధిని కాంక్షించే ముఖ్యమంత్రిగా చంద్రబాబు సేవలతో టిడిపి ప్రభుత్వంను స్వాగతించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని పిలుపునిచ్చారు, చంద్రబాబును రాష్ట్ర ముఖ్యమంత్రిగా స్వాగతించాల్సిన అవసరంను గుర్తించి రానున్న ఎన్నికల సమరంలో మీ యొక్క విలువైన ఓటు హక్కును సద్వినియోగం చేసుకుని తెలుగుదేశం పార్టీ విజయంకు బాసటగా నిలవాలని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి శ్రేణులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

నేడు గుంతకల్లులో " జగనన్నకు చెబుదాం "

గుంతకల్లు, నవంబర్ 02 ప్రభాతవార్త

గుంతకల్లు పట్టణ, మండల వార్డు గ్రామీణ ప్రాంతాలకు చెందిన ప్రజల నుండి వారి వారి సమస్యలపై ఫిర్యాదులుగా వినతిపత్రాల అర్జీల సేకరణగా " జగనన్నకు చెబుతాం " కార్యక్రమం శుక్రవారం నిర్వహిస్తున్నట్లు నూతన ఆర్‌డిఓ వి.శ్రీనివాసరెడ్డి, తహశీల్దార్ ప్రతాపరెడ్డిలు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. వారు తెలిపిన వివరాల మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల ఉత్తర్వుల మేరకు శుక్రవారం ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన " జగనన్నకు చెబుతాం " కార్యక్రమంను జిల్లా కలెక్టర్ గౌతమి పర్యవేక్షణలో పట్టణంలోని టిటిడి కళ్యాణమండపంలో జరుగుతుందన్నారు. సదరు కార్యక్రమం ఉదయం 10గంటల నుండి మధ్యాహ్నం 2గంటల వరకు జిల్లా అధికారుల బృందం గుంతకల్లు పట్టణ మండల గ్రామీణ ప్రాంతాల అర్జీదారుల నుండి వినతుల సీ ్వకరణ ఉంటుందన్నారు. సదరు కార్యక్రమంను ప్రజలు విజయవంతం చేస్తూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

శ్రీనెట్టికంటున్ని దర్శించుకున్న గుంతకల్లు నూతన ఆర్‌డిఓ

- హిందూ సాంప్రదాయదుస్తుల్లో శ్రీవారిని దర్శించుకున్న వైనం

శ్రీనెట్టికంటుని దర్శనంలో హిందూ సాంప్రదాయ దుస్తుల ధారణలో గుంతకల్లు నూతన ఆర్‌డిఓ వి.శ్రీనివాసరెడ్డి

గుంతకల్లు, నవంబర్ 02 ప్రభాతవార్త

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కసాపురం శ్రీ నెట్టికంటి ఆంజనేయస్వామివారి దేవస్థానంలో శ్రీవారిని గుంతకల్లు నూతన ఆర్‌డిఓ వి.శ్రీనివాసరెడ్డి దర్శించుకుని తన మ్రొక్కులను తీర్చుకున్నారు. గురువారం ఆయన గుంతకల్లు రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో నూతన అధికారిగా పదవీ భాధ్యతలను చేపట్టే తీరులో శ్రీవారిని దర్శించుకునేందుకు విచ్చేశారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు పర్యవేక్షణలో అర్చక బృందం ఆయనను ఆలయ గౌరవ సాంప్రదాయపద్ధతిని స్వాగతించి ఆలయ ప్రదక్షిణలతో శ్రీవారి మూలవరుల దర్శనభాగ్యం కల్పిస్తూ ఆయన గోత్రనామముల పేరిట కుంకుమార్చనలతో ప్రత్యేక పూజలను నిర్వహించి తీర్థ ప్రసాదాలను అందచేశారు. తదుపరి ఆలయ మండపంలో అధికారులు ఆయనకు శ్రీవారి ప్రసాదంగా శేషవస్త్రంతో సత్కరిస్తూ అర్చక బృందం వేదమంత్రోత్సారణతో శ్రీవారి ఆశీర్వాదాలతో పాటు లడ్డు ప్రసాదంను పంపిణీ చేశారు. ఇదిలా ఉండగా ఆయన హిందూ సాంప్రదాయాల విలువల ప్రతీకగా దుస్తుల ధారణతో శ్రీవారి దర్శనంకు విచ్చేయడం విశేషం.

గుంతకల్లు నూతన ఆర్‌డిఓగా వి.శ్రీనివాసరెడ్డి పదవీ భాధ్యతల స్వీకరణ

గుంతకల్లు, నవంబర్ 02 ప్రభాతవార్త

నూతన ఆర్‌డిఓగా వి.శ్రీనివాసరెడ్డికు శుభాకాంక్షలను తెలియచేస్తూ పుష్పగుచ్ఛం అందచేస్తున్న గుంతకల్లు రెవెన్యూ కార్యాలయం అధికారులు.

గుంతకల్లు రెవెన్యూ డివిజనల్ కార్యాలయంలో గురువారం నూతన ఆర్‌డిఓగా వి.శ్రీనివాసరెడ్డి పదవీ భాధ్యతలను చేపట్టారు. ఈ సందర్భంగా ఆయనను గుంతకల్లు రెవెన్యూ డివిజన్ పరిధిలోని ఆయా పట్టణ,మండలాల ప్రాంతాలకు చెందిన రెవెన్యూ అధికారులు పుష్పగుచ్ఛంతో శుభాకాంక్షలను తెలియచేస్తూ పరిచయం చేసుకున్నారు. ఈక్రమంలోనే గుంతకల్లు రెవెన్యూ కార్యాలయంలోని తహశీల్దార్ ప్రతాపరెడ్డి, ఎన్నికల డిప్యూటీ తహశీల్దార్ బి.రాము, రీ సర్వే డిప్యూటీ తహశీల్దార్ ఆదినారాయణలతో పాటు పలువురు రెవెన్యూ కార్యాలయ విఆర్ఓలు,సిబ్బంది తదితరులు ఆయనను కలసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలను తెలియచేశారు. ఇదిలా ఉండగా ఆయన ఉదయం ముందస్తుగా కసాపురం శ్రీనెట్టికంటి ఆంజనేయస్వామివారిని దర్శించుకుని అనంతపురము జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ గౌతమికు పుష్పగుచ్ఛం అందచేసి గుంతకల్లు కార్యాలయంలో విధుల నిర్వహణ భాధ్యతలను చేపట్టారు.

నూతన విద్యుత్‌తీగలు తెగిన వైనం...

ప్రాణాపాయంతో పరుగులు పెట్టిన కాలనీవాసులు...

- తీగలు నాశిరకమా... లేక నిర్లక్ష్యమా... మా ప్రాణాలతో చెలగాటం - కాలనీవాసులు

విద్యుత్ తీగలు తెగి పడిన వైనంలో మంటలు చెలరేగుతున్న దృశ్యాలు.

గుంతకల్లు, నవంబర్ 02 ప్రభాతవార్త

ఉదయం నుండి సాయంత్రం వరకు నూతన విద్యుత్ సరఫరా తీగల ఏర్పాటుగా విద్యుత్ అధికారులు, సిబ్బంది చర్యలుతో విద్యుత్ సరఫరా చేసిన రెండు గంటల లోపే తీగలు తెగి మంటలు చెలరేగడం పట్ల తమ ప్రాణాలతో చెలగాటంకు దారితీస్తుండటం చాలా ధారుణంగా ఉందని

ఇంటి ముందు తెగిపడిన నూతన విద్యుత్ తీగ

కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గుంతకల్లు పట్టణంలోని అంబేద్కర్‌నగర్ ప్రాంతంలో గురువారం రాత్రి దాదాపు 6:30గంటల సమయంలో ఉన్నఫళంగా విద్యుత్ తీగలు తెగిపోయి మంటలు చెలరేగిన సంఘటన చోటుచేసుకుంది. సదరు సంఘటనతో కాలనీవాసులు భయాందోళనలకు గురై పలువురు మంటలను అదుపుచేస్తూ విద్యుత్ అధికారులకు సమాచారం అందచేశారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ విద్యుత్ అధికారులు పర్యవేక్షణలో సిబ్బందిచే ఉదయం నుండి సాయంత్రం వరకు పాత లైన్‌గా ఉన్న తీగల తొలగింపు చర్యలతో నూతన తీగల ఏర్పాట్లు చేపట్టారన్నారు. వారు తీగల ఏర్పాటుతో సాయంత్రం పనుల ముగింపుతో విద్యుత్ సరఫరా చేస్తూ అధికారులు వెనుదిరిగారన్నారు. వారు అటు వెళ్లిన కొంత సమయంలోనే వైర్లు తెగి రోడ్డుపై పడటం అంతలోనే మంటలు చెలరేగడంతో తాము తీవ్ర భయాందోళనలకు గురై స్థానికులు పరుగులు పెట్టారన్నారు. కాగా ఆ సమయంలో సదరు సంఘటన ప్రాంతంలో నివాసముంటున్న నివాసితులు లేమి కారణంగా ప్రాణాపాయం తప్పిందని ఆవేదన వ్యక్తం చేశారు. తమ కాలనీలో ఎస్సీలు, ఎస్టీలు నివాసముంటున్నారని, తమ పట్ల విద్యుత్ అధికారులు తమ నిర్లక్ష్య ధోరణిగా నాశికరంగా ఉన్న తీగల ఏర్పాటుతో విద్యుత్ సరఫరా చేయడం తగదన్నారు. విద్యుత్ సరఫరా తీగలు నాశికరంగా ఉన్నాయా, లేక విధినిర్వహణలో భాధ్యతారాహిత్య నిర్లక్ష్యమా అని ప్రశ్నించారు. తమ కాలనీవాసుల పట్ల ప్రాణాంతకం అన్న విషయాన్ని విద్యుత్ అధికారులు విస్మరించడం హేయంగా ఉందన్నారు. ఏదిఏమైనా ఇలాంటి సంఘటనలు ఏ ప్రాంతంలోను పునరావృతం కాకుండా అధికారులు అప్రమత్తంగా వ్యవహరిస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడరాదని వారు హితవు చెప్పారు.

వైద్యాధికారులు తమ స్థానాల్లో ఉండి కర్తవ్యం నిర్వహించాలి

- విమ్స్ ఆస్పత్రి పరిశీలన సభలో రాష్ట్ర వైద్యవిద్యా శాఖ మంత్రి డా.శరణప్రకాష్ ఆర్‌పాటిల్

విమ్స్ ఆస్పత్రి ప్రగతి పరిశీలన సభలో మాట్లాడుతున్న రాష్ట్ర వైద్యవిద్యా శాఖ మంత్రి డా.శరణప్రకాష్ ఆర్‌పాటిల్

బళ్లారి, నవంబర్02, ప్రభాతవార్త ;

విమ్స్ ఆస్పత్రిలో విధులు నిర్వహిస్తున్న వైద్యులు, వైద్యాధికారులు తమ స్థానాల్లో ఉండి కర్తవ్యం నిర్వహించాలని, డ్యూటీ సమయాల్లో గైర్హాజరైతే చర్యలు తప్పవని రాష్ట్ర వైద్యవిద్యా, నైపుణ్యాభివృద్ధి ఉద్యమశీలత జీవనోపాధి శాఖ మంత్రి డా.శరణప్రకాష్ ఆర్‌పాటిల్ సూచించారు. బళ్లారి పర్యటనకు వచ్చిన సందర్భంగా నగరంలోని విమ్స్ ఆస్పత్రి పాలనాభవనం సభా భవనంలో గురువారం జరిగిన ప్రగతి పరిశీలన సభలో పాల్గొని మంత్రి మాట్లాడారు. రాష్ట్రంలో పేరుగాంచిన ప్రముఖ ఆస్పత్రుల్లో విమ్స్ ఆస్పత్రి ఒకటిగా ఉన్నదని, విమ్స్‌కు చికిత్స కోసం వచ్చే రోగులకు సకాలంలో ఆరోగ్యసేవలు అందించాలని, వైద్యాధికారులు తమ కేంద్ర స్థానంలో ఉండి రోగులు కోలుకునేందుకు వీలుగా ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని వైద్యులు, సిబ్బంది వైద్యాధికారుల బయోమెట్రిక్ హాజరు సమాచారం ఎప్పటికప్పుడు అందజేయాలని, వైద్యాధికారుల కదలికలపై నిఘా వేసి ఉంచాలని విమ్స్ ముఖ్య పాలనాధికారి సిద్ధరామేశ్వరకు సూచించారు. విమ్స్‌లో తాగునీటి వ్యవస్థ, టాయిలెట్ల నిర్వహణ, అండర్ డ్రెయినేజీ వ్యవస్థ నిర్వహణకు చర్యలు తీసుకోవాలని, విమ్స్ ప్రాంగణంలో పచ్చదనం కాపాడుతూ స్వచ్ఛతా కార్యం చేపట్టాలని, ఇందులో నిర్లక్ష్యం వహించ కూడదని తెలిపారు. వివిధ విభాగాలకు అవసర మైన నాణ్యతతో కూడిన ఉపకరణాలు ఆవశ్యకత ఉంటే ప్రతిపాదన సిద్ధం చేసి తనకు పంపాలని, అవసరమైన అంబులెన్స్ వ్యవస్థ చేసుకోవాలని, మృతదేహాల తరలింపుకు ఉత్తమరీతిలో గల అంబులెన్స్ వాహనాలను సిద్ధం చేసి ఉంచాలని సూచించారు. విమ్స్‌లో ఎన్నో రోజులుగా ఎక్స్‌రే యంత్రం పనిచేయకుండా ఉన్నదని, రోగులు ఎక్స్‌రే కోసం బయటకు వెళ్లే పరిస్థితి నెలకొన్నదని, వెంటనే ఎక్స్‌రే యంత్రాన్ని రిపేరీ చేసే దిశలో చర్యలు తీసుకోవాలని వైద్యాధికారులకు మంత్రి సూచించారు. జిల్లాలో నూతనంగా దంత వైద్య కళాశాల ప్రారంభమయ్యింది. దంతాల సమస్యలకు, చికిత్సకు తగు సౌలభ్యాలు ఉన్నాయి. సార్వజనికులకు దీనిపై హెచ్చు ప్రచారం నిర్వహించాలని , ఉచిత దంత వైద్య చికిత్సకు సంబంధించి సాధారణ పౌరులు సౌలభ్యం పొందేలా చూడాలని చెప్పారు. విమ్స్ ఆస్పత్రిలో లభించే సౌలభ్యాల గురించి వివిధ విభాగాలకు వెళ్లి చికిత్స పొందే

03ATP02_03ATP02.qxd 02-11-2023 PM 11:32 Page 1

నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలి

- ఎటువంటి సంక్షేమ పథకాలు ఇవ్వని ప్రభుత్వం - రైతు రక్షణభేరి కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

నల్లచెరువు, నవంబర్ 2, ప్రభాతవార్త:

మండల కేంద్రంలో రైతు సంఘం వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఆధ్వర్యంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు శ్రీరాములు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నాలుగున్నర సంవత్సరాల నుండి వైసిపి ప్రభుత్వం ఏర్పడి నప్పటి నుండి రైతుల కోసం రైతుల పక్షాన ఎటువంటి సంక్షేమ కార్యక్రమాలు, వారికి సంబంధించిన అపకాశాలు ఏవి కల్పించకుండా రైతులను నట్టేట ముంచుతున్నారని, నాలుగు సంవత్సరాల నుండి ప్రతి సంవత్సరం పంట వేసిన అతివృష్టి అనావృష్టి కారణాలతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నా ప్రభుత్వం మాత్రం నిమ్మకునీరేత్తినట్లు వ్యవహరిస్తూ వారిని పట్టించుకోకుండా సంక్షేమం పేరుతో రాష్ట్ర ఖాజానాను నిర్వీర్యం చేస్తూ రైతులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తుందని వాపోయారు. ఇదేవిధంగా సత్యసాయి జిల్లాలో 32 మండలాలు ఉండగా తీవ్ర కరువు పరిస్థితుల దృష్ట్యా మొదటి విడతలో 11 మం డలాలను, రెండవ విడతలో 14 మండలాలను కరువు మండలాలుగా ప్రకటించిందని, కదిరి నియోజకవర్గంలోని మండలాలను కరువులో ఆదుకోకుండా వాటిని పట్టించుకోకుండా ప్రభుత్వం వ్యవహరిస్తుందని ఈ పరిస్థితులను కొనసాగిస్తే భవిష్యత్తులో ప్రభుతా ్వనికి వ్యతిరేఖ ంగా అనేక ధర్నాలు, రాస్తారో కోలు నిర్వహిస్తామని, రైతులను ఆదుకునే వరకు ప్రభుత్వ అధికారులను ఎక్కడి కక్కడ నిర్భందం చేస్తామని తెలిపారు. వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు రమేష్ మాట్లాడుతూ ప్రభు త్వాలు రైతులను పట్టించుకోవడం లేదని, ఏ ప్రభుత్వం వచ్చినా రైతే రాజు, దేశానికి రైతు వెన్నెముక లాంటి వాడని వారిని ప్రలోబపెడుతూ రైతులకు తీవ్ర నష్టం కలగేస్తుందని, రైతులను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆదినారాయణ, రామకృష్ణ, శ్రీనివాసులు, ఆంజినేయులు, వివిధ గ్రామాలకు చెందిన రైతులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న రౌతు సంఘం జిల్లా నాయకులు

ఓడిసి మండలాన్ని కరువు మండలం ప్రకటించాలి

ఓబుళదేవరచెరువు, నవంబర్ 2, ప్రభాతవార్త : ఓబుళ దేవరచెరువు మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ నియో జక వర్గ కార్యదర్శి మున్నా ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయ కులు, రైతులు గురువారం తహశీల్దార్ కార్యాల యం ముం దు నిరసన కార్యక్రమం చేపట్టారు. కాయలు లేని వేరుశనగ చెట్లును తహశీల్దార్ రామనాథరెడ్డికి చూపిం చారు. ఓడీసి, అమడగూరు, నల్లమాడ, పుట్టపర్తి మండలాలను తక్షణం కరు వు మండలాలుగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. పాలకులు, అధికారులు క్షేత్ర స్థాయిలో పంట లను పరిశీలించి నివేదికలను ప్రభుత్వానికి పంపాలని డిమాండ్ చేశారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహశీల్దార్‌కు అందచేశారు. కార్యక్రమంలో ఆర్సీపి మండల కార్యదర్శి శుభ కుమార్, మహిళా నా యకురాలు శివమ్మ, ఉత్తప్ప, గౌస్‌పీర్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

తహశీల్దార్‌కు వినతి పత్రం ఇస్తున్న ఆర్సీపి కార్యదర్శి

టిడిపి పాలనలో అన్ని వర్గాలు సుభిక్షంగా ఉన్నాయి

ఓబుళదేవరచెరువు, నవంబర్ 2, ప్రభాతవార్త : తెలుగుదేశం పార్టీ పాలనలోనే అన్ని వర్గాల ప్రజలు సుభిక్షంగా ఉన్నారని ఆ పార్టీ నాయకులు ఇంటింటికి తిరిగి ప్రజలకు వివరించారు. పుట్టపర్తి నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జ్ పల్లె రఘునాథరెడ్డి ఆదేశాల మేరకు గురువారం మండలంలోని కొండకమర్ల గ్రామం బూత్ నెం 173లో బూత్ కన్వీనర్ ఇర్షాద్ ఆధ్వర్యంలో బూబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమ న్ని నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి అధికారంలోకి వస్తే ఎలాంటి సంక్షేమ పథకాలు ఇవ్వను న్నారో ప్రజలకు వివరించారు. రాబోయే ఎన్నికల్లో చంద్రబాబును ముఖ్యమ ంత్రిని చేసు కుంటేనే అన్ని వర్గాలు సుభిక్షంగా ఉంటాయని తెలియచేశారు. కార్యక్ర మంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బాధ్యతలు చేపట్టిన ఎస్ఐ వరలక్ష్మి దేవి

నల్లమాడ,నవంబర్ 02 ప్రభాతవార్త,

నల్లమాడ ఎస్ఐగా పి వరలక్ష్మి దేవి గురువారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ ఎస్ఐగా విధులు నిర్వ హించిన వలీబాషా రొద్దం మండలా నికి బదిలీ అ య్యారు. ఎస్ఐ వరలక్ష్మి దేవిని ఉన్న తాధికారులు నియమించారు. పుట్టపర్తి విఆర్ నుండి బదిలీపై వ చ్చానని ఎస్ఐ తెలిపారు. ఈ సంద ర్భంగా అమె మా ట్లాడుతూ ఎవరైనా చట్టానికి వ్యతిరేకంగా ప్రవర్తి్తే క ఠిన చర్యలు తీసుకుం టామ న్నారు. మండల వ్యాప్తం గా ప్రజలకు చట్టపరమైన ఎలాంటి ఇబ్బందులు వచ్చి నా పోలీసులకు సమాచారం అందించాలని ఆమె కోరారు.

నూతన ఎస్ఐ వరలక్ష్మి దేవి

సహకారబ్యాంకును అభివృద్ధి బాటలో నడిపిస్తాం

- జిల్లా సహకారబ్యాంకు చైర్‌పర్సన్ లిఖిత

సహకారబ్యాంకు పనులను పరిశీలిస్తున్న చైర్‌పర్సన్ లిఖిత

ముదిగుబ్బ, నవంబర్ 2 ప్రభాతవార్త

జిల్లా సహకారబ్యాంకు చైర్‌పర్సన్ లిఖిత గురువారం ముదిగుబ్బ సహకార బ్యాంకును తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పలు రికార్డులను పరిశీలించి సం తృప్తి వ్యక్తం చేశారు. ముది గుబ్బ సొసైటీ ఆవరణలో నాబార్డ్ రుణాలతో దాదాపు 16.50 లక్షలతో నిర్మించిన రూరల్ హార్ట్ షెడ్డులను తనిఖీ చేశారు. వెంటనే ఈ నిర్మాణం చేపట్టిన షెడ్లను రైతులు వినియోగించు కునేందుకు వీలుగా చర్యలు చేపట్టాలన్నారు. అదేవిధంగా ముగిగుబ్బ ఎడిసిసి పిఎసి చైర్మన్ బైపిరెడ్డితో కలిసి సొసైటీ స్థలాన్ని పరిశీలించారు. సొసైటీకి సంబంధించిన స్థలంలో వినియోగదారులకు ఉపయోగంగా త్వరలోనే పెట్రోల్ పంపు ఏర్పాటు చేయనున్నామన్నారు. సొసైటీ అభివృద్ధి కోసం నిధులను మంజూరు చేస్తా మని పిఎసి చైర్మన్‌కు ఆమె హామి ఇచ్చారు. అదేవిధంగా సొసైటీ ఆర్థిక అభివృద్ధికి దోహదపడేలా వాణిజ్య సముదాయాల నిర్మాణాన్ని చేపట్టడానికి తమవంతుసాయం అందిస్తామన్నారు. అంతేకాకుండా సొసైటీలో రుణాలు పొందిన రైతులు సకాలంలో రుణాలు చెల్లించి మరింత అభివృద్ధి వైపు నడిప ించేవిధంగా రైతులు భాగస్వామ్యం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎడిసిసి జనరల్ మేనేజర్ సురేఖరాణి, డిపిడిఎం తేజశ్విని, బ్యాంకు మేనేజ ర్ వెంకటరమణమ్మ, సొసైటీ ప్రెసిడెంట్ బైపిరెడ్డి, సిబ్బంది వైకుంఠరెడ్డి, మౌలా, తదితరులు పాల్గొన్నారు.

వైఎస్ఆర్ తక్షణ భీమా అందజేత

తక్షణ భీమా సహాయం అందజేస్తున్న గ్రామ సర్పంచ్ హైటెక్ రమణ

నల్లచెరువు,
నవంబర్ 2, ప్రభాతవార్త:

మండల పరిధిలోని బాలేపల్లి తండా గ్రామంలో బి.గుండప్ప నాయక్ ఈ నెల 31వ తేదిన అనారోగ్యంతో మృతిచెందడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న తక్షణ సహాయం రూ. 10వేలును గ్రామసర్పంచ్ రమణానాయక్, వెల్ఫేర్ అసిస్టెంట్ జయమ్మ మృతుడి భార్య ముత్యాలమ్మ అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్కూల్ కమిటీ చైర్మెన్ రామాంజులు నాయక్, బాలకృష్ణనాయక్, గ్రామ వాలంటీర్‌లు ఉన్నారు.

ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశ పెట్టి చట్టబద్ధత కల్పించాలి

- నాగేంద్రనాథ్ ఎంఈఎఫ్ జిల్లా అధ్యక్షులు

- ముఖ్య అతిథిగా భారతదేశ ప్రధాని నరేంద్రమోదీ

కదిరి,
నవంబర్ 2 ప్రభాతవార్త

కదిరి నియోజకవర్గం సైదా పురంగ్రామంలో ఎంఈఎఫ్ నాయకులు, ఎఎస్ఎఫ్ నాయకులు, గ్రామస్తులు విశ్వరూప మహా సభలో హైదరాబాద్ కార్యక్రమం యొక్క కరపత్రం పత్రం ఆవిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు నాగేంద్రనాథ్ మాట్లాడుతూ.. మహాజననేత మాన్య మందకృష్ణ మాదిగ ఆదేశాలమేరకు నవంబర్ 11వ తేదిన ఛలో హైదరాబాద్ మహాసభ సమావేశంకు ముఖ్య అతిథిగా భారతదేశ ప్రధాని నరేంద్ర మోదీ హాజరవుతున్న నేపథ్యంలో, ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టి, చట్టబద్ధత కల్పించాలని, అనే లక్ష్యంతో హైదరాబాద్‌కు విద్యార్థులు, మేధావులు యావత్ మాదిగ జాతి ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావాలని బిజెపి ప్రభుత్వం ఎంఆర్‌పిఎస్‌కు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని ప్రధాని మోదీకి యావత్ మాదిగ జాతి చిరకాల ఆకాంక్షను మన జన సమూహంతో కలిసి ఐక్యతతో మాదిగ జాతి తరపున విజ్ఞప్తి చేయాలని అందుకోసం ప్రతి కుటుంబం ఛలో హైదరాబాద్ కార్యక్రమంలో పాల్గొనాలని వాహనాలు సిద్ధం చేసుకోవాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఎఫ్ జిల్లా అధ్యక్షులునాగేంద్రనాథ్ విద్యార్థులు నాయకులు పవన్‌కుమార్, గ్రామస్తులు వెంకటరమణ, మహేష్ శీన గంగాద్రి జయంత్ సుమంత్ రాజేష్ సాంబశివ, వినోద్ పవన్ తదితరులు పాల్గొన్నారు.

కరపత్రాలను విడుదల చేస్తున్న దృశ్యం

కళాకారులతో అవగాహన సదస్సు

అభివృద్ధి కార్యక్రమాలు వివరిస్తున్న బ్యాంక్ అధికారులు

తనకల్లు,
నవంబర్ 2, ప్రభాతవార్త:

మండల పరిధిలోని కొక్కంటి క్రాస్ ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంక్ ఆధ్వర్యంలో మల్రెడ్డిపల్లి గ్రామంలో ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమాన్ని బ్యాంక్ మేనేజర్ సైలెందర్, ఫీల్డ్ ఆఫీసర్ త్రినాథ్‌బాబు, ఆఫీసర్ సూర్య తేజ, మెసెంజర్ నరసింహులు ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బ్యాంక్ మేనేజర్ సైలెందర్ మాట్లాడుతూ అన్ని బ్యాంక్‌ల కన్నా ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంక్‌లో వడ్డీరేటు తక్కువ, అర్హులైన వారికి రుణాలు, ఎడ్యుకేషన్ లోన్స్, హౌసింగ్ లోన్స్, పాడి అభివృద్ధి కొరకు రుణాలు, డ్వాక్రా మహిళలకు రుణాలు మంజూరు చేయబడునని వారు తెలిపారు. అంతేకాకుండా ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంక్‌లో అతి తక్కువ వడ్డీతో రుణాలు ఇవ్వబడునని, బంగారు ఆభరణాలపై అతి తక్కువ వడ్డీతో ఆంధ్రప్రగతి గ్రామీణ్ బ్యాంక్‌లో డిపాజిట్లు చేసిన వారికి వడ్డీ శాతం ఎక్కువగా ఇవ్వబడునని వారు తెలిపారు. అదేవిధంగా బ్యాంక్ సిబ్బంది చెట్లు నాటే కార్యక్రమాలు కూడా నిర్వహించారు. ఈ కార య్రక్రమంలో బ్యాంక్ బిసి సర్పంచ్ శైలజ భర్త శివశంకర్, ఖాతాధారులు పాల్గొన్నారు.

నూతన రైతు భరోసా కేంద్రం ప్రారంభం

రైతు భరోసా కేంద్రంను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సిద్దారెడ్డి

నంబులపూలకుంట, నవంబర్ 2, ప్రభాతవార్త:

మండల కేంద్రం నందు నూతనంగా నిర్మించిన రైతు భరో సా కేంద్రాన్ని కదిరి ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్దారెడ్డి చేతుల మీదు గా ప్రారంభి ంచడం జరిగింది. మొదటగా స్థానిక నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యేకు పూలమాలలు వేసి ఘనంగా స్వాగతం పలి కారు. అనంతరం రైతు భరోసా కేంద్రంలోని శ్రీ లక్ష్మీనరసింహాస్వామి చిత్రప టానికి పూజలు నిర్వహించిన అనంతరం ఎమ్మెల్యే సిద్దారెడ్డి అగ్రికల్చర్ అసిస్టె ంట్‌తో కలిసి అక్కడ ఉన్న పరికరాలను పరిశీలించి వాటి గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌పికుంట మండల ఎంపిపి ఈటెరాము, వైసిపి మండల కన్వీనర్ కొత్త రంగారెడ్డి, ఆర్‌బికే చైర్మెన్ ఆదిరెడ్డి, ఏఓలోకేశ్వర్‌రెడ్డి, కాంట్రాక్టర్ వాసుదేవరెడ్డి, బయారెడ్డి, వైసిపి నాయకులు, మండల సర్పంచ్‌లు, సచివాయ సిబ్బంది పాల్గొన్నారు.

వంట పాత్రలు పంపిణీ

వంట పాత్రలు పంపిణీ చేస్తున్న ఎంపిపి రమణారెడ్డి

నల్లచెరువు, నవంబర్ 2, ప్రభాతవార్త:

మండల పరిధిలోని ఏపి మోడల్ స్కూల్ నందు గురు వారం జగనన్న గోరుముద్ద కార్యక్రమానికి సంబంధించిన వంట పాత్రలను ఎంపిపి రమణారెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపిపి మాటా ్లాడుతూ జగనన్న ప్రభు త్వం అందించినటువంటి ఈ వంట పాత్రలను గ్యాస్‌మీద మాత్రమే ఉపయోగిం చాలన్నారు. విద్యార్థులకు అందిస్తు న్నటువంటి ఆహారం విషయంలో రాజీ పడకుండా విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో కన్వీ నర్ హైదర్‌వలి, సింగిల్ విండో డైరెక్టర్ ఆదిమూర్తి, ఎంపిటిసి భాస్కర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

రీ సర్వే ప్రక్రియను వేగవంతం చేయాలి - జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి

అనంతపురం కలెక్టరేట్, నవంబర్ 2 ప్రభాతవార్త

విజయవాడ సిసిఎల్ఎ కార్యాలయం నుండి గురువారం వైఎస్ఆర్ జగనన్న శాశ్వత భూహక్కు, భూరక్ష పథకం, రీ సర్వేప్రక్రియ, ఇతర అంశాలపై కలెక్టర్లతో సర్వే సెటిల్‌మెంట్ కమీషనర్ సిద్ధార్థజైన్‌తో కలిసి సిసిఎల్ఎ స్పెషల్ చీఫ్ సెక్రటరీ జి.సాయిప్రసాద్ వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించారు. అనంతపురం కలెక్టరేట్ నుండి వీడియోకాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి, జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్, డిఆర్ఒ గాయత్రిదేవి, తదితరులు పాల్గొన్నారు.

వీడియోకాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ అధికారులతో మా ట్లాడారు. ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వైఎస్ఆర్ జగనన్న శాశ్వత భూహక్కు, భూరక్ష పథకం కింద రీసర్వే ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో మూడవ దశలో ఎంపిక చేసిన గ్రామాల్లో రీ సర్వే ప్రక్రియలో మరింత వేగం పెంచాలన్నారు. ఆయా గ్రామాల్లో పెండింగ్ వున్న స్టోన్ ప్లాం టేషన్ కూడా ఎలాంటి ఆలస్యం లేకుం డా వెంటనే పూర్తి చేయాలన్నారు. రీ సర్వే కింద చేపట్టాల్సిన అన్ని రకాల ప్రక్రియలను నాణ్యతగా చేపట్టాలన్నారు. నిర్దేశిత గడువులోపు మూడవ దశ రీ సర్వే ప్రక్రియను ప్రాధాన్యతగా పూర్తి చేయ డంపై అధికారులు దృష్టి సారిం చాలని ఆదేశించారు. ఈ వీడియోకాన్ఫరెన్స్‌లో సర్వే ఆఫ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడి రూప్లానాయక్, ఇన్‌స్పెక్టర్ ఆఫ్ సర్వే ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి

టిడిపి నేతల బాకాలు ప్రజలు విశ్వసించే పరిస్థితి లేదు

- డిప్యూటీ మేయర్ కొగటం విజయభాస్కర్‌రెడ్డి

అనంతపురం సిటీ, నవంబర్ 2 ప్రభాతవార్త

చంద్రబాబునాయుడు బెయిల్ విషయంలో నిజం గెలిచిందంటూ టీడీపీ నేతలు ఊపుతున్న బాకాలను రాష్ట్ర ప్రజలు విశ్వశించే పరిస్థితి లేదు, అనారోగ్య కారనాలతో బెయిల్ ఇచ్చారు తప్పా అతను తప్పు చేయలేదని కాదని డిప్యూటీ మేయర్ కొగటం విజయభాస్కర్‌రెడ్డి పేర్కొన్నారు. నగరంలోని సూర్యనగర్‌లో గురువారం నిర్వహించి జగ నన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కొగటం విజయభాస్కర్‌రెడ్డి విలకర్లతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవస్థలు అడ్డు పెట్టుకుని 18 స్టేలు పొందిన వ్యక్తి దేశంలో చంద్రబాబునాయుడు ఒక్కరే ఆన్నారని. ఆధారాలు స్కిల్ స్కాంలో చంద్రబాబు ప్రమేయం ఉందని నిరూపితం కావడం వల్ల ఆన్యాయ వ్యవస్థ చంద్రబాబుని జైలుకు పంపింది జైలులో ఉ న్నంత సేపు తనకు అనారోగ్య సమస్యలు ఉన్నాయని, కూర్చో లేను , నిల్చోలేను, పడుకోలేను అని ప్రాధేయపడంతో మావతా దృక్పథంతో నాలుగు వారాల పాటు చంద్రబాబుకు కోర్టు బెయిల్ మంజూరు చసినది. అయితే నిజం గెలిచిందంటూ టీడీపీ నేతలు చేసున్నన్న సంబరాలు వారిలోని అల్ప సంతోషాన్ని వెల్లడి చస్తోం దన్నారు. ప్రజలంతా తెలివైన వారు చంద్రబాబు అవినీతి భాగోతం అంతా ప్రజలందరికీ తెలుసని అవినీతి అక్రమాలకు చంద్రబాబు కరాఫ్ అయితే విలువలు విశ్వసీయతకు ముఖ్యమంత్రి వైఎస్ జగ్‌మోహ్‌రెడ్డి కరాఫ్ అడ్రస్ అన్నారు. నాలుగున్నరేల్ల పాలనలో ఇచ్చిన ప్రతి హామీని అమలుచేస్తూ ప్రజల ముంగిటకు అవినితి రహితంగా పారదర్శకంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తు న్న ఘనత ముఖ్యమంత్రికి మాత్రమే దక్కుతుందన్నారు. ఇప్పటికైన టీడీపీ నేతలు జిమ్మిక్కురాజకీయాలు మాను కోవాలని ఆయన సూచించారు సమావేశంలో కార్పోరటర్ అబుసాలెహా, వైసీపీ నాయకులు జనార్థన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డిప్యూటీ మేయర్ కొగటం విజయభాస్కర్‌రెడ్డి

మండలంలో మాజీ మంత్రి శైలజానాథ్ సుడిగాలి పర్యటన

గ్రామంలో పర్యటిస్తున్న మాజీ మంత్రి శైలజానాథ్

యల్లనూరు, నవంబర్ 2 ప్రభాతవార్త

మండలంలోని మల్లాగుండ్ల, గడ్డంవారిపల్లి, లింగారెడ్డిపల్లి, చిం తకా యమంద గ్రామాల్లో గురు వారం మాజీ మంత్రి శైలజా నాథ్ పర్యటించారు. ముందుగా గ్రామా ల్లోని ప్రజలను పలుకరిం చుకుం టూ ముందుకు సాగారు. అలాగే ఏమైనా సమస్యలు వున్నాయా అని గ్రామస్తులను అడిగి తెలుసు కున్నారు. వచ్చే ఎన్నికల్లో బరిలో వుంటానని ప్రజలు తనకు సహకరిస్తే అభివృద్ధి చేసి చూపెడతా నన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ యల్లనూరు మండలాన్ని కరు వు మండలంగా ప్రకటించి కరువు సహాయక చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ ప్రాంతంలో పండిన పంటలకు ఒకసారి పరిగణలోకి తీసుకుని కరువు మండలంగా ప్రకటించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఆయన వెంట ప్రతాప్‌రె డ్డి, విష్ణునారాయణ, పూల ప్రసాద్, రామ్మోహన్, ఓబులరెడ్డి, రామ్మో హన్, తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్ ఎం.గౌతమిని కలిసిన గుంతకల్లు ఆర్డీఒ

జిల్లా కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం అందచేస్తున్న గుంతకల్లు ఆర్డీఒ శ్రీనివాసులు

అనంతపురం కలెక్టరేట్, నవంబర్ 2 ప్రభాతవార్త

గుంతకల్లు ఆర్డీఒగా బాధ్యతలు చేపట్టిన వి.శ్రీనివాసులురెడ్డి గురువారం అనంతపురం కలెక్టరేట్‌లోని జిల్లా కలెక్టర్ చాంబర్‌లో జిల్లా కలెక్టర్ ఎం.గౌతమిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందచేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలు సజావుగా చేపట్టడం, జగనన్నకు చెబుదాం, స్పందన గ్రీవెన్స్‌ను గడువులోపు పరిష్కరించడం, గుంతకల్లు ప్రత్యేక అధికారిగా హౌసింగ్ లక్ష్యాలను పూర్తి చేయడం , సకాలంలో ప్రభుత్వ ప్రాధాన్యత భవనాల నిర్మాణం, రీసర్వే, ఓటర్ లిస్ట్ అప్‌డేట్ చేయడం లాంటి కార్యక్రమాలను ఎప్పటికప్పుడు చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని ఆర్డీఒకు సూచించారు.

ఉపాధి హామీ పథకం క్రింద ప్రతి గ్రామంలోని ప్రజలకు పనులు కల్పించాలి

ఉపాధి పనులపై అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్న ఎంపిడిఓ శకుంతల

నల్లచెరువు, నవంబర్ 2, ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని అభివృద్ధి కార్యాలయం నందు మండల అభివృద్ధి అధికారి శకుంతల ఎన్ ఆర్‌జిఎస్ సిబ్బందితో గురువారం సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపి డిఓ మాట్లాడుతూ వాతావరణ పరి స్థితులు అనుకూలంగా లేనం దున గ్రామాలలో ప్రజలు ఇబ్బందులు పడకుండా ఉపాధి హామీ పథకం క్రింద ప్రతి గ్రామంలోను ప్రజలకు పనులు కల్పించాలని, అవసరం ఉన్నవారు ఉపాధి హామీ పథకం యొక్క సిబ్బందిని కలిసి పనులు పొందవచ్చని ఎంపిడిఓ తెలిపారు. ఈ సమావేశంలో ఎపిఓ మంజుల, ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

నిఖా వేడుకకు హాజరైన రమేష్‌రెడ్డి

వరునితో రమేష్‌రెడ్డి

తాడిపత్రిఅర్బన్,
నవంబర్ 2 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణంలోని మౌలానా అబుల్‌కలాం ఫంక్షన్ హాల్‌లో గురువారం జరిగిన నిఖా వేడుకకు వైకాపా రాష్ట్ర కార్యదర్శి రమేష్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజర య్యారు. ఈ సందర్భంగా ఆయన వరునికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట పలువురు వైకాపా నాయకులు, కార్యకర్తలు వున్నారు.

బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతే వైకాపా ధ్యేయం

- యువనాయకులు కేతిరెడ్డి సాయిప్రతాప్‌రెడ్డి

కార్యక్రమంలో పాల్గొన్న సాయిప్రతాప్‌రెడ్డి

తాడిపత్రిరూరల్,
నవంబర్ 2 ప్రభాతవార్త

బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతే వైకాపా ధ్యేయమని యువ నాయకులు కేతిరెడ్డి సాయిప్రతాప్‌రెడ్డి పేర్కొన్నారు. పట్టణ సమీపంలోని గన్నెవారిపల్లి కాలనీలో గురువారం ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన అందరిని ఆప్యాయంగా పలుకరిస్తూ యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా కాలనీలో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఫించన్లు ప్రతి నెలా సక్రమంగా అందుతున్నాయా అంటూ వృద్ధులను ఆప్యాయంగా పలుకరిస్తూ ఆయన ముందుకు సాగారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు, కార్యకర్తలు, కాలనీవాసులు పాల్గొన్నారు.

అండర్‌డ్రైనేజి సమస్యకు పరిష్కారం

తాడిపత్రిఅర్బన్, నవంబర్ 2 ప్రభాతవార్త

పట్టణంలోని ఆత్మారామస్వామి గుడి వీధిలో నెలకొన్న అండర్‌డ్రైనేజి సమస్యను మున్సి పల్‌చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి పరిష్కరించారు. తాడిపత్రి పట్టణంలో అండర్‌గ్రౌండ్ డ్రైనేజి మరమ్మతులకు సంబంధించి కాంట్రాక్ట్ దక్కించుకున్న వారు మరమ్మతులు చేయకపోవడంతో జె.సి ప్రభాకర్‌రెడ్డి బైటాయించి పనులు జరిగే విధంగా మున్సిపల్ సిబ్బందిని ఆదేశించారు. అప్పటికి కూడా కా ంట్రాక్టర్ వచ్చి పనులు చేయకపోవడంతో జె.సి ప్రభాకర్‌రెడ్డి, కౌన్సిల్ సభ్యులు సొంత నిధులతో దగ్గరుండి డ్రైనేజి సమస్య పరిష్కరించారు. దీంతో గత మూడు నెలలుగా డ్రైనేజి సమస్యతో ఇబ్బంది పడుతున్న ఆత్మారామస్వామి గుడి ప్రాంతవాసులు జె.సి ప్రభాకర్‌రెడ్డి చొరవ తీసుకుని రెండు రోజుల్లో పనులు పూర్తి చేయడంపై వారు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

మట్కా బీటర్ల అరెస్ట్ - రూ.14,500 స్వాధీనం

యల్లనూరు, నవంబర్ 2 ప్రభాతవార్త

యల్లనూరు మండల కేంద్రం చుట్టూ గ్రామాల్లో మట్కా నిర్వహిస్తున్న పలువురిని బుధవారం అరెస్ట్ చేసినట్లు సిఐ సుబ్రమణ్యం తెలిపారు. మట్కా నిర్వహిస్తున్నారన్న సమాచారం మేరకు సిబ్బందితో కలిసి దాడులు జరిపి మట్కా నిర్వహిస్తున్న పలువురు అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి 14,500 రూపాయల నగదులో పాటు మట్కా పట్టీలను స్వాధీనం చేసుకుని వారిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు సిఐ తెలిపారు.

CHANGE OF NAME

CHINNAPAREDDY GARI VISHNU VARDHAN REDDY (old name) S/o CHITHAMBARA REDDY CHINNAPAREDDY GARI NANJIREDDY GARI # Flat No: 402 PAR Homes, Near Sivalayam Temple, Aravinda Nagar Anantapur A.P. 515001 changing my name from MACHANOOR KONDA SHRUTHI(old name) to CHINNAPAREDDY GARI VISHNU VARDHANA REDDY(New Name). Hence forth, I am being called as CHINNAPAREDDY GARI VISHNU VARDHANA REDDY for all transactions.

ANANTAPURAMU MUNICIPAL CORPORATION
e-PROCUREMENT - Tender Notice

1.	Tender Notice No	**514/2023-24/TO** to **544/2023-24/TO**, General Funds
2.	Scope of work	Construction of BT & CC Roads /Upgradation & Drains & Culverts, Construction of Digital Library,Providing of Lift,Digital Scree Board,Grill, Procurement of Tree Gaurds,Loud Speekers & Repairs to Community Hall.
3.	Estimate Cost Ranging	**Rs. 1.60 to 35.00 Lakhs**

Note : The details of tender may be seen on e - procurement market Place available @ https://tender.apeprocurement.gov.in

sd/- Commissioner, Municipal Corporation, Anantapuramu

ఘనంగా సాయినాథుని పల్లకిసేవ

04ATP02_04ATP02.qxd 02-11-2023 PM 11:07 Page 1

రైతాంగం అభ్యున్నతికి జగన్మోహన్‌రెడ్డి కృషి

- కరువు నివారణ చర్యలకు సిద్ధమైన ప్రభుత్వం - ఉమ్మడి అనంత జిల్లాలో 49 జిల్లాలను కరువు మండలాలుగా ప్రకటించిన ప్రభుత్వం - విలేఖరుల సమావేశంలో వైసీపీ నాయకులు లావనూరు మధుసూదన్‌రెడ్డి, జోజోడే కుమార్

పామిడి, నవంబర్ 02 ప్రభాతవార్త

రైతాంగం అభ్యున్నతికి జగన్మోహన్‌రెడ్డి కృషి చేస్తోందని వైసీపీ కిసాన్‌సెల్ రాష్ట్ర కార్యదర్శి లావనూరు మధుసూదన్‌రెడ్డి, పార్టీ పట్టణ కన్వీనర్ జోజోడే కుమార్ పేర్కొన్నారు. వర్షాభావ సరిస్థితుల నేపద్యంలో వ్యవసాయ రంగంలో మరోసారి ఓటమిని చవిచూసి ఆర్థికంగా చితికిపోతున్న రైతాంగానికి అండగా నిలిచి ఆదుకోవాలన్న ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం ఉమ్మడి అనంతపురం జిల్లాలోని 49 మండలాలను కరువు మండలాలు ప్రకటించటం హర్షనీయం అని వైసీపీ కిసాన్‌సెల్ రాష్ట్ర కార్యదర్శి లావనూరు మధుసూదన్‌రెడ్డి, పార్టీ పట్టణ కన్వీనర్ జోజోడే కుమార్ గురువారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. వరుణ దేవుడు కరునించటపోవటం, ఖరీఫ్ సేద్యానికి అత్య ంత కీలకమైన నైరుతీ పవనాలు ఏమాత్రం ప్రభావం చూపకపోవటం వర్షా భావ పరిస్థితుల నేపద్యంలో ఉమ్మడి అనంతపురం జిల్లాలో కరువు చాయలు అలుముకున్నాయని తెలిపారు. జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం రైతులకు అండగా నిలువటానికి రైతు భరోసా కేంద్రాలను నెలకొల్పి వాటి ద్వార రైతు భరోసా, ఉచిత పంటల భీమా, ఇన్‌పుట్ సబ్సీడీ, పంట రుణాలపై సున్నావడ్డీ వంటి పథకాలను అందిస్తూనే ఏ సీజన్‌లో ఏయే పంటలను సాగు చేయాలి, సాగు చేసిన పంటల్లో అధిక దిగుబడులను సాధిం చేందుకు ఏయే మందులను వాడాలని వాటిని ఏవిధంగా పిచి కారి చేయాలో అవగాహణ కలించి విత్తనాలు, ఎరువులు, యంత్రాలు, పనిముట్లను సబ్సీడితో అందిస్తుండటం గర్వించదగ్గ విషయం అన్నారు. వర్షాభావ పరిస్థితుల నుండి రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం ఉమ్మ డి అనంత జిల్లాలోని 49 మం డలాలను కరువు మండలాలుగా ప్రకటించిందని తెలియజేస్తూ గుంతకల్లు నియోజక వర్గంలోని మూడు మండలాలను కరువు మండలాల జాబితాలో చేర్చేందుకు ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి చేసిన కృషి మరువ లేనిదని కొనియాడారు. త్వరలోనే వ్యవసాయ అధికారయంత్రాంగం, ప్రజాప్రతి నిధులు పంట పొలా లను పరిశీ లించి రైతులు ఏయే పం టలను సాగు చేశారు.. ఎంత మేర నష్టం వాటిల్లిందని అం చనా వేసి నివేదికను ప్రభు త్వానికి నివేదించి కరు వు నివా రణ చర్యలు తీసుకుం టారన్నా రు. రైతన్నలు ఆందోళన చెంద వద్దని ప్రభుత్వం ఆదుకుంటుందని వారు భరోసా ఇచ్చారు.

మాట్లాడుతున్న వైసీపీ నాయకులు.

నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలి - సీపీఎం నేతలు

రాప్తాడు, నవంబర్ 2 ప్రభాతవార్త

మండల కేంద్రంలో గురువారం సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో ప్రజా రక్షణ భేరి రాష్ట్ర బస్సు జాత రాప్తాడులో జిల్లా కమిటీ సభ్యులు రామాంజినేయులు అధ్యక్షతన జరిగింది. పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కె.ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రానికి విభజన సందర్భంగా ఇచ్చిన హామీలు అమలు చేయాలని అదే విధంగా జిల్లాలో ఖరీఫ్‌లో తీవ్రంగా నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని ఎకరాకు 30వేలు నుంచి 50వేల పంట నష్ట పరిహారం ఇవ్వాలని బ్యాంకు రుణాలు మాఫీ చేయాలని, భూమి లేని నిరుపేదలకు రెండు ఎకరాలు సాగు భూమి ఉపాధి పనులు 200 రోజులు రోజు వేతనం 600 రూపాయలు ఇవ్వాలని నరేంద్ర మోదీ తీసుకొచ్చిన మూడు నల్ల వ్యవసాయ చట్టాలను రద్దు చేయాలని విద్యుత్తు రంగాన్ని ప్రభుత్వమే నడపాలి, రైతులకు మోటార్లకు మీటర్లు ఇళ్లకు స్మార్ట్ మీటర్లను ఆపాలి, పెంచిన విద్యుత్ బిల్లులను తగ్గించాలి నిత్యావసర సరుకులు ధరలు తగ్గించాలని స్టార్స్ ద్వారా 14 ర కాల సరుకులు ఇవ్వాలి, సం వత్సరానికి 6 సిలిండర్లు ఉచి తంగా ఇవ్వాలని కోరారు. ఈ కా ర్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎంఏ గఫూర్ రాష్ట్ర కమిటీ నాయకులు ఉమా మహేశ్వర రావు, కృష్ణయ్య శివ నాగ రాణి దయా రమాదేవి భాస్కరయ్య సీనియర్ నాయకులు ఓబులు, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.బాల రంగయ్య, జిల్లా కమిటీ సభ్యులు చంద్రశేఖర్‌రెడ్డి, మండల కార్యదర్శి పోతులయ్య, సుబ్బిరెడ్డి, లక్ష్మన్న, వన్నూరుస్వామి, మధు, శేషు, రైతు సంఘం మండల నాయకులు పోతులయ్య, సుబ్బిరెడ్డి, ప్రజా నాట్యమండలి కళాకారులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కె.ప్రభాకర్‌రెడ్డి

శ్రీ చైతన్య పాఠశాలలో నాసా కిట్ల పంపిణీ

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 2 ప్రభాతవార్త

స్థానిక కమ్మభవన్ సమీపంలో, కోర్టు రోడ్డులోని శ్రీ చైతన్య ఇంగ్లీష్ మీడియం పాఠవాలలో అమెరికాని స్పేస్ సెటిల్‌మెంట్ కంటెస్టులో పాల్గొనే విద్యార్థులకు గురువారం శ్రీ చైతన్య విదాయ సంస్థల అనంతపురం జోన్ ఎజిఎం సుబ్బారెడ్డి చేతుల మీదుగా నాసా కిట్లు అందజేశారు. ఈసందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో సుబ్బారెడ్డి మాట్లాడుతూ.. ప్రపంచంలో భారతదేశానికి చెందిన శాస్త్ర వేత్తలకు ఒక ప్రత్యేక స్థానం ఉన్నదని, అలాంటి శాస్త్రవే త్తలు అందించిన స్ఫూర్తితో విద్యార్థులు తమ నైపుణ్యాలను మెరుగు పరుచుకుని అత్యుత్తమ ఫలితాలను సాధించాలని అన్నారు. చంద్రయాన్-3 ప్రాజెక్టు విజయం సాధజంచిన క్షణాలను నెమరువే సుకుంటూ విద్యార్థులు ఆ స్ఫూర్తితో తమతమ ప్రాజెక్టులను అత్యుత్తమమైన నైపుణ్యం కలిగిన ఉపాధ్యాయుల సహకారంతో విజయవంతంగా పూర్తి చేయాలని శుభాకాంక్షలు తెలియజేశారు. ఇంతటి మంచి ప్రాజెక్టులను తయా రు చేయడానికి, పిల్లల ప్రతిభపాటవాలను వెలికి తీయడానికి సహకరిస్తున్న తల్లిదం డ్రులకి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. గత సంవత్సరం ప్రకటించిన ఫలితాలలో కూడా మన అనంతపురం జోన్‌కి చెందిన శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు పంపిన న్యూ అపో లో ప్రాజెక్టు జాతీయ స్థాయిలో ప్రథమ స్థానాన్ని కైవసం చేసు కుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్స్ విశ్వ నాథ్, తబస్సుమ్, డీన్స్ శ్రీని వాస్‌రెడ్డి, రిషిబాల, సతీష్, సిరాజ్, మహేష్, అప్పలనా యుడు, నాసా ఇన్‌చార్జ్‌లు విద్యాసాగర్, సతీష్, ఎఒ గోపాల్, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నాసా కిట్లను చూపుతున్న విద్యార్థులు

వ్యవసాయంలో గోద్రెజ్ ఆగ్రోవేట్ విప్లవం - విరప తెగుళ్ల నివారణకు రషీన్ బాన్ విడుదల

అనంతపురం కల్చరల్, నవంబర్ 2 ప్రభాతవార్త

వ్యవసాయ, వ్యాపారాలలో ఒకటైన గోద్రెజ్ ఆగ్రోవేట్ లిమిటెడ్ వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులు దిశగా అడుగులు వేస్తోంది. అధునాతన తెలుగు నియంత్రణ ఉత్పత్తిరషీన్‌బాన్‌ను విడుదల చేసినట్లు ప్రకటించింది. జపాన్‌కు చెందిన నిస్సాన్ కెమికల్ కార్పోరేషన్ కనుగొన్న, అభివృద్ధి చేసిన పేటెంట్ కెమిస్ట్రీతో, పుష్పించే దశలో మిరప పంటలను రక్షించడానికి జిఏవిఎల్ సహకారంతో రషీన్ బాన్‌ను అంతర్జాతీయంగా తొలిసారి భారతదేశంలో విడుదల చేసింది. 80 శాతం మిరప పంటలు ప్రారంభ దశలోనే పాడై పోతున్నాయి. ఎందుకంటే తెగుళ్ల (త్రిప్స్, లెప్స్, హాపర్స్, వైట్స్) రైతులకు వినాశనం సృష్టిస్తూనే ఉన్నాయి. జిఏవిఎల్, పుష్పించే దశలో మిరపలో కనిపించే విస్తృత శ్రేణి తెగుళ్లను ఒకే దెబ్బలో నాశనం చేసే రషీన్ బాన్‌ను విడుదల చేయటం ద్వారా, తెగుళ్లతో సమర్థవంతంగా పోరా డడంతో రైతులకు సహాయపడటానికి ప్రయత్నిస్తుంది. ఇది చీడపీడలు లేని పంటల ద్వారా దిగుబడిని పెంచడానికి సహాయపడుతుందని జిఏవిఎల్ మేనేజింగ్ డైరెక్టర్ బలరాం సింగ్ యాదవ్ పేర్కొన్నారు. ఇది బహుళ పురుగు మందుల అవసరాన్ని తొలగించి, స్ప్రేల ఫ్రీక్వెన్సీని తగ్గిస్తుంది. అందువల్ల పుష్పించే దశలో ఉప యోగించినట్లైతే, అది మిరప రైతు యొక్క కీలకమైన ఆర్థిక భాగాన్ని రక్షజంచడమే కాకుండా, తరువాతి దశలలో వారికి మంచి దిగుబడికి హామీ ఇస్తుందని సీఈఒ రాజ, వేలు, ఎన్‌కె. వెల్లడించారు.

విరప తెగుళ్ల నివారణ రషీన్ బాన్‌ను విడుదలచేస్తున్న దృశ్యం

3 నుంచి ఎస్‌ఈఎఎస్ సర్వే నిర్వహణ

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 2 ప్రభాతవార్త

నేషనల్ అసెస్మెంట్ సర్వేలో భాగంగా ఈ నెల 3వ తేది శుక్రవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని జిల్లాలతోపాటు అనంతపురం జిల్లాలో స్టేట్ ఎడ్యుకేషన్ అసెస్‌మెంట్ సర్వే (ఎస్ఈఎస్) జరుగుతుందని సమగ్ర శిక్ష ఏపిసి వరప్రసాదరావు గురువారం ఒకప్రకటనలో తెలిపారు. ఎంపిక చేసిన 1236 పాఠశాలల్లో 3, 6, 9 తరగతుల పిల్లలకు సర్వే నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సర్వే నిర్వహణకు 1359 మంది ఫీల్డ్ ఇన్వెస్టిగేటర్లను (డిగ్రీ) విద్యార్థులను) ఎంపిక చేసి శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. అనంతపురంజిల్లా వ్యాప్తంగా అన్ని యాజమాన్య పాఠశాలల్లో 33,937 మంది విద్యార్థులు సర్వేలో పాల్గొంటున్నారన్నారు. ఈ నిర్వహణలో ఎటు వంటి సందేహాలున్నా జిల్లా స్థాయిలో నివృత్తి చేయడానికి కాల్ సెంటర్‌ను ఏర్పాటు చేశామని, జిల్లా సాధారణ పరీక్షలు నిర్వహణ మండలి (డిసిఇబి) సెక్రెటరీ (9440594773), సమగ్ర శిక్ష అకాడమిక్ మానిటరింగ్ అధికారి (9866 553235) నెంబర్లకు కాల్ చేసి సందేహాలను నివృత్తి చేసుకోవాల న్నారు. ఎంపిక చేసిన ఫిల్మ్ ఇన్వెస్టిగేటర్ (ఇన్విజిలేటర్)లు ఎవరైనా హాజరు కాకుంటే స్థానికంగా గుర్తించిన ఫీల్డ్ ఇన్వెస్టిగేటర్లతో పరీక్ష సజావుగా వహిం చాలని మండల విద్యాధికారులను ఆదేశించారు. సర్వే నిర్వహణలో అలస త్వం వహించకుండా జాగ్రత్తతో పూర్తి చేయాలని సంబంధిత పాఠశాలల హెచ్ఎం, ఎంఈఒలను ఆదేశించారు.

మాదిగల విశ్వరూప మహా సభ కరపత్రాలు ఆవిష్కరణ

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 2 ప్రభాతవార్త

నగరంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌లో మాదిగ ఫలో హైదరాబాద్ నవంబర్ 11న కరపత్రాలను గురువారం నాయకు లు ఆవిష్కరించారు. ఈ సందర ం గా ఎమ్మార్పిఎస్ నేత బిసిఆర్ దాస్ మాట్లాడుతూ..మందకృష్ణ మాదిగ ఎస్సీ వర్గీకరణ లక్ష్యంగా, మాదిగ విద్యార్థులు, మాదిగలు, మాదిగ అమరవీరుల ఆశయ సాధనే లక్ష్యంగా నిరంతరం కష్టపడి పని చేస్తున్నారన్నారు. హైదరాబాద్‌లోని పెరేడ్ గ్రౌండ్‌లో జరిగే మాదిగల విశ్వరూప మహా సభకు ముఖ్య అతిథిగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ హాజరుతారన్నారు. ప్రధానమంత్రి రాకతో ఎస్సీ వర్గీకరణ వచ్చే పార్లమెంట్ సమావేశాల్లో చట్టబద్ధత కల్పిస్తారని ఆశ వస్తోందన్నారు. ఆయన మాదిగల విశ్వరూప మహా సభలో ఎస్సీ వర్గీకరణ చేస్తానని హామీ ఇవ్వడం జరుగుతుందని మాదిగలు భావిస్తున్నారన్నారు. ఎమ్మార్పిఎస్, అనుబంధ సంఘాల వారు నిరంతరం ఒక్క గంట కూడా వేస్ట్ చేయకుండా కష్టపడి పనిచేసే ప్రతి జిల్లా నుంచి కనీసం లక్ష మందికి తగ్గకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఇఎఫ్ బండార్ శంకర్, రమేష్, పెనుకొండ రామాంజి, తదితరులు పాల్గొన్నారు.

విశ్వరూప మహా సభ కరపత్రాలను ఆవిష్కరిస్తున్న దృశ్యం

టిడిపి కార్యకర్తకు ఆర్థిక సాయం అందచేసిన ఆలం నరసానాయుడు

నార్పల రూరల్,
నవంబర్ 2 ప్రభాతవార్త

రోడ్డు ప్రమాదంలో గాయపడిన మండలంలోని బి.పప్పూరు గ్రా మానికి చెందిన టిడిపి కార్యకర్త చీమల కుళ్లాయప్ప అనంతపురం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. దీంతో గ్రామ టిడిపి నాయకులు ద్విసభ్య కమిటీ సభ్య లు ఆలం నరసానాయుడు దృష్టికి తీసుకెళ్లగా ఆయన వెంటనే స్పందించి పప్పూరు గ్రామ నాయకులకు 10 వేల రూపాయల ఆర్థిక సాయం అందచేశారు. ఈ సందర్భంగా బి.పప్పూరు గ్రామ టిడిపి నాయకులు మాట్లాడుతూ ఆలం నరసానాయుడు ఎల్లప్పుడూ కార్యకర్తలకు అందుబాటులో వుంటూ వారికి ఏ ఆపద వచ్చిన తక్షణమే స్పందిస్తారన్నారు. ఇలాంటి ఎన్నో సేవా కార్య క్రమాలు నిర్వహిస్తున్న ఆలం నరసానాయుడుకు వారు కృతజ్ఞతలు తెలి పారు. ఈ కార్యక్రమంలో బి.పప్పూరు సతి్, గుత్తానాయుడు, తిరుపతయ్య, వెంకటేష్, సర్పంచు పెద్దన్న, నరసన్న, నారాయణప్ప, రామకృష్ణ, కుళ్లా యప్ప, టిడిపి కుటుంబసభ్యులు పాల్గొన్నారు.



ఆర్థిక సాయం అందచేస్తున్న టిడిపి నాయకులు

జిల్లా గ్రంథాలయంకు ఉచితంగా 80 పుస్తకాలు

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 2 ప్రభాతవార్త

జిల్లా గ్రంథాలయ సంస్థ-అనంతపురం అధ్యక్షులు ఎల్ఎం. ఉమామోహన్‌రెడ్డికి కార్యదర్శి పి.రమకి మల్లెల చిన్న గంగాధర్ ఆర్‌టిడి ప్రధానో పాధ్యా యులు, హిందూపురం వారు రచించిన సుగంధ గంగాధరం అను పుస్తకాలు 80 పుస్తకాలను ఉచితంగా అందచేశారు. అధ్యక్షులు గంగాధర్‌కి సత్కరిం చారు. దా తలు ముందుకు వచ్చి గ్రంథాలయాలకు పుస్తకాలు ఇవ్వడం చాలా గొప్ప విషయం అనానరు. ఈ సందర్భంగా వారికి ధన్యవాదాలు తెలిపారు.

పుస్తకాలను అందజేస్తున్న దృశ్యం

పాఠశాలలను తనిఖీ చేసిన స్పెషల్ టాస్క్‌ఫోర్స్ టీం

అనంతపురం న్యూటౌన్,
నవంబర్ 2 ప్రభాతవార్త

జిల్లాలోని పాఠశాలల్లో సైన్స్ లాబ్స్, ఐఎఫ్‌పి వినియోగంపై పరిశీలన చేసి విద్యాశాఖ కమిషనర్‌కు నివేదిక అందజేయడానికి జిల్లాకు విచ్చేసిన స్పెషల్ టాస్క్‌ఫోర్స్ టీమ్ గురువారం జిల్లాలోని పుట్లూరు, యాడికి, గుత్తి, గుంతకల్లులోని పలు పాఠశాలలను తనిఖీ చేయడం జరిగింది. ముఖ్యంగా అటల్ టింకరింగ్ ల్యాబ్‌లను, స్టెమ్ ల్యాబ్ కాను క్షుణ్ణంగా పరిశీలించి ఉపాధ్యాయులకు వాటి వినియోగంపై పలు సూచనలు చేశారు. ఈ టీం మరో రెండు రోజులు కూడా మరిన్ని పాఠశాలలోని సైన్స్ ల్యాబ్‌లను పరిశృలిస్తారని జిల్లా సైన్స్ అధికారి బాలమురళీ తెలియజేశారు. ఈ టీమ్‌లో జూకీర్, రమేష్, వెంకట్, పూర్వపు జిల్లా సైన్స్ అధికారి ఆనంద్ భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

పాఠశాలలను తనిఖీ చేస్తున్న దృశ్యం

ఘనంగా సామూహిక షష్టిపూర్తి మహోత్సవం

అనంతపురం ఓల్డ్‌టౌన్, నవంబర్ 2 ప్రభాతవార్త

సద్గురువుల ఆశీస్సులతో సాయిట్రస్ట్ ఆధ్వర్యంలో స్థానిక బల్లా కన్వెన్షన్ హాల్‌లో నిర్వహించిన సామూహిక షష్టిపూర్తి మహోత్సవం ఘనంగా జరిగింది. గురువారం జరిగిన ఈ షష్టిపూర్తి మహోత్సవంలో 108 మంది దంపతులు శాస్త్రోక్తంగా పాల్గొన్నారు. షష్టిపూర్తి మహోత్సవానికి ప్రసిద్ధి చెందిన తిరుక్కడయిరి నుండి అభిరామ అమ్మవారి క్షేత్రం నుండి వెం కటేష్‌స్వామి శిష్య బృందం శివ సూర్య షష్టిపూర్తి కార్యక్రమాన్ని అద్భుత ంగా నిర్వహించారు. అంతకుముందు ప్రాతఃకాలం నుండి షష్టిపూర్తి దంప తులకు మంగళస్నానం, గోపూజ, రుద్రాభిషేకం, శ్రీవేంకటేశ్వరస్వామి కళ్యాణం, సీతారా ముల కళ్యాణం, శివపార్వతుల కళ్యాణం, రుద్రహోమం, తది తర కార్యక్రమాలు హైదరాబాద్‌కు చెందిన శ్రీగోవిందపీఠం గోవర్ధనం వెంక టాచార్యులు, పురందర నారా యణస్వామి ఆచార్య లోకేష్‌లు ఘనంగా శాస్త్రోక్తం గా సాంప్రదాయబద్ధంగా నిర్వహించారు. పూజా కార్యక్రమాలు ప్రారంభం నుండి చివరి వరకు దేవరకొండ బాలాజీస్వామిగిరిప్రసాద్‌శర్మలు అద్భుతంగా పర్యవేక్షించి అందరి మన్ననలు పొందారు. శృంగేరి భారతీతీర్థం పీఠం ఆధ్వ ర్యంలో పరమహంస పరివా హక చార్యులు శ్రీశ్రీశ్రీభారతీ నృ సింహతీ ర్థఆనందస్వామి వారి ప్రత్యేక పర్యవేక్షణలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా అనంతపురం విజిలెన్స్ ఎస్పి ముని రామయ్య, లలిత కళాపరిషత్ కార్యదర్శి పద్మజ, దేవాదాయశాఖ ప్రభుత్వ సల హాదారులు జ్వాలాపురం శ్రీకాంత్, బల్లా సురేష్, బల్లా పల్లవి, తదితరులు పాల్గొన్నారు.

షష్టిపూర్తి కార్యక్రమంలో పాల్గొన్న దంపతులు

ఈ నెల 11న ఛలో హైదరాబాద్‌కు తరలి రండి

- ఎమ్మార్పిఎస్ మహిళా అధ్యక్షురాలు స్వాతంత్ర్య కుమారి పిలుపు

రాప్తాడు, నవంబర్ 2 ప్రభాతవార్త

రాప్తాడు మండల కేంద్రంలో ఇంటింటా ప్రచారంలో పాల్గొన్న మహిళ అధ్యక్షురాలు స్వతంత్ర్య కుమారి మాట్లాడుతూ.. ఏబిసిడి వర్గీకరణ లక్ష్య సాధనలో భాగంగా మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు ఈ నెల 11న విశ్వరూప మహా సభకు లక్షలాదిగా తరలివచ్చి జయప్రదం చేయాలని స్వా తంత్ర్యకుమారి పిలుపునిచ్చారు. బిజెపి ప్రభుత్వం ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మేము అధికారంలోకి వచ్చిన వెంటనే 100 రోజులలో వర్గీకరణ చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందని బిజెపి ప్రభుత్వం అధజకారం చేపట్టి నేటికి 9 సంవత్సరాలు అవుతున్న ఆఊసే ఎత్తడం లేదని ఈ సభతోనైనా బిజెపి ప్రభుత్వానికి కళ్తు తెరిపించి ఏబిసిడి వర్గీకరణ సాధించుకునే దిశగా ముందు కెళ్తామని ఆమె అన్నారు. ఈ నెల 11న ఛలో హైదరాబాద్ కార్యక్రమానికి ప్ర తి పల్లెలో ప్రతి పట్టణంలో జన సమీకరణ చేస్తున్నామని లక్ష లాదిగా తరలి వచ్చి సభను విజ యవంతం చేయాలని తొందర లోనే ఏబిసిడి వర్గీకరణ సాధిం చుకుంటామని ఎమ్మార్పి ఎస్ మహిళా అధ్యక్షురాలు స్వతంత్ర్య కుమారి తెలిపారు. ఆమెతోపాటు ఇంటింటా ప్రచారంలో భాగంగా మహిళ కమిటీ నాయకురాలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్లను విడుదల చేస్తున్న ఎమ్మార్పి ఎస్ మహిళా అధ్యక్షురాలు తదితరులు

పేద ప్రజల ఆరోగ్య భద్రతకు భరోసా జగనన్న ఆరోగ్య సురక్ష పథకం

జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు.

అనంతపురం రూరల్,
నవంబర్ 02 ప్రభాతవార్త:

రాష్ట్రంలోని పేద ప్రజల ఆరోగ్య భద్రతకు భరోసా జగనన్న ఆరోగ్య సురక్ష పథకమని ప్రజాప్రతినిధులు తెలిపారు. గురువారం అనంత రూరల్ మండలం కందుకూరు గ్రామంలోని సచివాలయం1లో అధికారులు జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపిపి వరలక్ష్మి ఈశ్వరయ్య, మండల కన్వీనర్ గోవిం దరెడ్డి,జెడ్పిటిసి చంద్రకుమార్,సర్పంచ్ ప్రశాంత్‌కుమార్, ఎంపిటిసిలు రాగే రేవతి పెద్దప్ప,ఉప సర్పంచ్ ఓబిలేసు హాజరైయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం వైద్యానికి పెద్ద పీట వేస్తోంది.ఇందులో భాగంగా ఇప్పకే ప్రభుత్వం ఎన్నో విప్లవాత్మక చర్యలు చేపట్టారు.తాజాగా రాష్ట్ర వ్యాప్తంగా కనీవినీ ఎరుగని రీతిలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్ర మానికి శ్రీకారం చుట్టారు.మండల వ్యాప్తంగా ప్రతి ఇంటికి వైద్య సిబ్బంది సందర్శించి బీపి,షుగర్,లాంటి పరీక్షలు చేస్తూ వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి చికిత్స అందివడం జరుగుతుండడంతో ప్రజల నుంచి విశేష స్పందన వస్తు గతంలో ఏ ముఖ్యమంత్రి ప్రజల ఆరోగ్యంపై ఇంత శ్రద్ద వహించలేదని జగనన్నకు రుణపడి ఉంటామంటూ హర్షం వ్యక్తం చేయడం జరుగుతుం దన్నారు. ఈ క్యాంపులు 723 మందికి వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించి వారి అందరికి తగిన మందులు అంద జేయడం జరిగిందని మండల వైద్యాధికారి మనోజ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి మల్లికార్జున, ఎంపిడిఒ వై.పుల్లయ్య, పంచాయితీ కార్యదర్శి నరసింహారెడ్డి,నాయకులు, లిగమయ్య, చిన్న వెంకటప్ప, రాఘవరెడ్డి, సుధీర్‌రెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, నరసింహారెడ్డి, సచి వాలయ కన్వీనర్లు, డాక్టర్లు, సచివాలయ ఉద్యోగులు,ఏఎన్ఎస్ సిబ్బంది,ఆశావర్కర్లు, ఏఎన్ ఎంలు, వలంటర్లీ,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

వైద్య పరీక్షలు చేయించుకున్న వారికి మందులు అందజేస్తున్న దృశ్యం

జగనన్న సురక్షలో వైద్య పరీక్షలను పరిశీలిస్తున్న ప్రజాప్రతినిధులు

ఐసిడిఎస్ ఏర్పాటు చేసిన ఆహార పదార్థాలను పరిశీలిస్తున్న దృశ్యం

వలంటీర్లకు బయోమెట్రీక్ పరికరాలు పంపిణీ

ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు సకాలంలో అంది ంచేందుకు కృషి, సర్పంచ్ సుగాలి పద్మావతి ఆదినారాయణ నాయక్, కార్యదర్శి హృదయతుల్లా

అనంతపురం రూరల్,
అక్టోబర్ 02 ప్రభాతవార్త:

అనంత రూరల్ మండలం రుద్రంపేట గ్రామ పంచాయితీ లోని ప్రజ లందరికి రాష్ట్ర ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు సకాలంలో అందించే విధంగా కృషి చేస్తున్నామని గ్రామ సర్పంచ్ సుగాలి పద్మావతి ఆదినారాయణ నాయక్,పంచాయితీ కార్యదర్శి హృదయతుల్లా తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంచాయితీలోని సచివాలయం1లో బయోమెట్రీక్ పరికరాలు సరిగా పనిచేయక వలంటర్లీ వారి పరిధిలోని కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడంలో ఇబ్బందులు పడుతుండంతో గురువారం 10 మంది వలంట ర్లీకు 10 నూతన బయోమెట్రీక్ పరికరాలు అందించడం జరిగిందన్నారు.

వలంటీర్లకు బయోమెట్రీక్ పరికరాలు పంపిణీ చేస్తున్న దృశ్యం

నూతన వధువరులు నిండు నూరేళ్లు సుఖ సంతోషంగా జీవించాలి

- సర్పంచ్ సుగాలి పద్మావతి ఆదినారాయణ నాయక్

అనంతపురం రూరల్,
అక్టోబర్ 02 ప్రభాతవార్త:

అనంతపురం రూరల్ మండలం పరిధిలోని రుద్రంపేట పంచాయితీలో నివసించే మోపూరి నారాయణమ్మ,మోపూరి వెంకటేశులు గార్ల కుమారుడు వాసు వివాహానికి సర్పంచ్ సుగాలి పద్మావతి ఆదినారాయణ నాయక్ హాజరై నూతన వదువరులు నిండు నూరేళ్ల సుఖ సంతోషాతో జీవించాలని ఆశీర్వదించారు.

పెళ్లి కానుకను అందజేస్తున్న సర్పంచ్ సుగాలి పద్మావతి ఆదినారాయణ నాయక్.

టిడిపి కార్యకర్త గోవిందుకు ఆర్థిక సాయం

అనంతపురం అర్బన,
నవంబర్ 2 ప్రభాతవార్త

టిడిపి కార్యకర్త బూత్ ఇన్‌చార్జ్ గోవిందు ఇటీవల అనారోగ్యానికి గురి కావడంతో, ఆరోగ్య ఖర్చుల కోసం మాజీ శాసనసభ్యులు వైకుంఠం ప్రభాకర్‌చౌదరి 15వేలు అందించారు. ఇటీవలే వారి కుటుంబాన్ని పరామర్శించి అన్ని విధాలా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. గురువారం మరోసారి మాజీ శాసనసభ్యులు వైకుంఠం ప్రభా కర్‌చౌదరి ఫోను ద్వారా ఆరోగ్య సమస్యల గురించి అడిగి తెలు సుకున్నారు. తెలుగు మహిళ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.స్వప్న, యూనిట్ ఇన్‌చార్జ్ బోయ మూర్తి, వాల్మీకి సాధికార సమితి రాష్ట్ర నాయకులు సుధర్శన్ వారి కుటుంబాన్ని సందర్శించి మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ చౌదరి అందించిన డబ్బును వారికి అందించారు. ఆధైర్య పడకుండా ఆరోగ్యం జాగ్రత్తగా చూసుకోవాలని తెలిపారు.

ఆర్థిక సాయం అందజేస్తున్న దృశ్యం

గుడిసెలు కోల్పోయిన ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా పోరాడుదాం - మాజీ ఎమ్మెల్సీ డా.గేయానంద్

గార్లదిన్నె, నవంబర్ 2 ప్రభాతవార్త

గార్లదిన్నె మండల పరిధిలోని కల్లూరు గ్రామంలో దేవాదాయ శాఖ భూమిలో నిరుపేదలు గత 4 సంవత్సరాల నుంచి గుడిసెలు వేసుకుని జీవనం చేస్తున్నటువంటి వారి గుడిసెలను పోలీసులు సహకారాలతో జెసిబిలతో గుండాల మాదిరి అధికారులు గుడిసెలపై పడి ధ్వంసం చేయడం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మానవ హక్కుల వేద